Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4 సంచిక : 125
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం
01, బుధవారం-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## దుబాయ్‌లో ఉద్యోగం వదలి వ్యవసాయం చేస్తూ



4లో..

## అభివృద్ధే చేసే వారికే
# పట్టం కట్టండి

- ఓటు వేసేటప్పుడు ఆగమాగం కావొద్దు
- పదవుల కోసం ఎన్నో గంగిరెద్దులు వస్తాయ్
- పదేళ్లలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని ఒక్కసారి చూడండి
- గతంలో ఎన్ని కష్టాలు పడ్డాం : సిఎం కెసిఆర్



హుజూర్‌నగర్,అక్టోబర్31 : ఓటును దుర్వినియోగం చేయొద్దు.. ఆగమాగం కాకుండా ఆలోచించి ఓటేయండి అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు సూచించారు. యువత ఆలోచించాలి. ఈ దేశం, రాష్ట్రం మీది.. రేపటి బతుకుదెరువు మీది. ఓటు అనేది అలవోకగా వేసేది కాదు.. అది మన భవిష్యత్‌ను మారుస్తుంది. ఓటును దుర్వినియోగం చేయొద్దు అని కేసీఆర్ కోరారు. హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మీ అందరూ గతంలో చాలా ఎన్నికలు చూశారు.. చాలా సార్లు ఓట్లు కూడా వేశారని కేసీఆర్ తెలిపారు. నేను ప్రతి సభలో చెప్తున్నా.. ప్రజస్వామ్య పరిణితి సంతరించుకోవాల్సిన లక్షణం ఏంటంటే.. ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి మంచి చెడులను విచారించి ఓటు వేస్తే ఎన్నికల్లో ప్రజలు గెలుస్తరు. లేదంటే నాయకులు గెలుస్తరు. ప్రజలు గెలిచే ఎన్నికనే నిజమైన ప్రజాస్వామిక ఎన్నిక. అప్పుడే ప్రజలకు అభివృద్ధి జరుగుతుంది. మీ అందర్నీ ప్రార్థించేది ఒక్కటే.. ఏది నిజమో తేల్చిన తర్వాత ఓటు వేయాలని కోరుతున్నారు. పార్టీకి ఒకరు నిలబడుతారు. కానీ వ్యక్తుల వెనుక పెద్ద పార్టీ ఉంటది. ఆయా పార్టీల చరిత్ర ఏంది..? వైఖరి ఏంది..? దృక్పథం ఏంది..? ఎవరు ఎవరి కోసం పని చేస్తున్నారనే అంశంపై చర్చ జరపాలని కేసీఆర్ సూచించారు. ఈ విషయాన్ని అర్థం చేసుకుంటే ఈజీగా అర్థమవుతదని కేసీఆర్ తెలిపారు. దళిత బిడ్డలు అనాదిగా, యుగయుగాలుగా వివక్షకు, వెనుకబాటు తనానికి గురువతున్నారని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు ఈ దుస్థితి. అణిచివేతకు గురవుతున్నారు. ఎందుకు ఉండాలి ఈఖర్మ. మన లాగా వారు పుట్టలేదా..? మిగతా 3లో..

## కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో
# చెల్లుతావా?

- గంప గోవర్ధన్ ఆహ్వానం మేరకు కామారెడ్డిలో సిఎం పోటీ
- కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేయడం మన అదృష్టం
- మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండా సభలో మంత్రి కెటిఆర్



కామారెడ్డి, అక్టోబర్31 : కామారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేస్తానంటున్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రం సంధించారు. కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా..? అని మంత్రి ప్రశ్నించారు. మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండాలో ఏర్పాటు చేసిన రామారెడ్డి, మాచారెడ్డి మండలాల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 'సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని చెప్పడంతో ప్రతిపక్షాల ఫ్యూస్‌లు ఎగిరిపోయాయి. కామారెడ్డి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తుంది. రాష్ట్రం మొత్తం కామారెడ్డి వైపు చూస్తున్నది. గంప గోవర్ధన్ ఆహ్వానం మేరకు సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారు. ఒక నాయకునికి కావల్సింది ప్రాంతం అభివృద్ధి, ప్రజల సంక్షేమం. రాష్ట్రంలోని 119 నియోజిక వర్గాల ప్రజలు కేసీఆర్ గారిని అభిమానిస్తున్నారు. కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేయడం మన అదృష్టం. ప్రభుత్వం వచ్చాక వచ్చే అరు నెలల్లో మద్దిమల్ల నుంచి మాచారెడ్డికి కాళేశ్వరం ద్వారా సాగునీరు తీసుకొస్తాం' అని అన్నారు. 'గిరిజన బిడ్డల పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. రాబోయే రోజుల్లో అర్హులందరి పోడు భూములకు పట్టాలు ఇస్తాం. 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన నాయకుడు కేసీఆర్. కామారెడ్డి కోసం రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం చేస్తరు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటు వేస్తే తప్పు చేసిన వాళ్లం అవుతాం. సిమెంట్, సలకా ఇచ్చే నాయకులను నమ్మవద్దు. షబ్బీర్ అలీ కామారెడ్డి నుంచి పోటీ చేయడానికే భయపడుతున్నడు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కామారెడ్డి మిగతా 3లో..

## సాగర్ ఆయకట్టుకు శాశ్వత పరిష్కారం



- నీటి సమస్యలు తొలగించే చర్యలకు శ్రీకారం
- డిండి ప్రాజెక్టుతో దేవరకొండ సస్యశ్యామలం
- అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- అభివృద్ధి మీ కళ్లముందే ఉంది
- కాంగ్రెస్ కల్లబొల్లి మాటలతో బోల్తా కొట్టొద్దు ..
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిఎం కెసిఆర్ ప్రచారం

వివరాలు 3లో..

## కెసిఆర్ రాకతో కామారెడ్డి
# దశ మారనుంది



- ఇక్కడి భూముల ధరలు అమాంతం పెరుగుతాయి
- 50కిలోమీటర్ల మేర అభివృద్ధి పరుగులు పెడుతుంది
- సిఎం నియోజకవర్గం అంటే మజాకా ఏంటీ
- కామారెడ్డి సభలో మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు

వివరాలు 3లో..

## మూడోసారి సీఎం అయితే ఇంకో లక్ష కోట్లు సంపాదిస్తారు

### పాలమూరు ప్రజాభేరి సభలో రేవంత్ రెడ్డి



కొల్లాపూర్,అక్టోబర్31 : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పాలమూరు ప్రజాభేరి సభలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఈ సభకు ప్రియాంక గాంధీ రావాల్సిందని.. కానీ, ఆమె ఆరోగ్యం బాగా లేకపోవడంతో రాలేకపోయారని చెప్పారు. మూడోసారి సీఎం అయితే ఇంకో లక్ష కోట్లు సంపాదిస్తారు కేసీఆర్ అని ఆయన ఆరోపించారు. నీ ఇంట్లో నలుగురు ఉంటే నాలుగు పదవులు ఇచ్చావు.. మూడో సారి వస్తే వాళ్ళ ఇంట్లో మనవడు..కూడా పదవులు ఇచ్చు కోవడానికా.. అని ఆయన ప్రశ్నించారు. అంతే కాకుండా.. 'తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కి ఈ సారి అధికారం ఇవ్వండి. నల్లమల బిడ్డగా అడుగుతున్న మిగతా 2లో..

# అభివృద్ధికి ఆమడ దూరంలో చొప్పదండి

- మళ్ళీ పాత కాపులే పోటీ పడుతున్నారు
- ఎవరు గెలిచినా చేసింది ఏమీలేదు
- ప్రజల్లో ఉత్సాహం కన్నా నిరాసక్తత ఎక్కువ



కరీంనగర్/ చొప్పదండి అక్టోబర్ 31 (ప్రజా మంటలు) : చొప్పదండి ఎస్సి రిజర్వ్ నియోజక వర్గంలో పాత కాపులే మళ్ళీ పోటీపడుతున్నారు. ప్రధాన పార్టీలైన భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్తిగా ప్రస్తుత శాసన సభ్యులు సుంకె రవిశంకర్, భారతీయ జనతాపార్టీ అభ్యర్ధిగా మాజీ శాసన సభ్యురాలు బొడిగె శోభ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్తిగా గత ఎన్నికల్లో ఓడిపోయిన మేడిపల్లి సత్యం మళ్ళీ పోటీపాడుతున్నారు. పేరుకు రిజర్వ్ శాసన సభ స్థానమైనా, అగ్రవర్ణాల ఆధిపత్యంలోనే ఎన్నికలు జరగడం ఇక్కడి ఆనవాయితీ. అభ్యర్ధి ఎవరైనా, ఆయా గ్రామలలోని అగ్రవర్ణ నాయకుల అభీష్టం మేరకే ఫలితాలు ఉంటాయియనేది గత ఎన్నికల అనుభవాలు తెలుపుతున్నాయి. దళిత వర్గాల నుండి నియోజకవర్గాన్ని ప్రభావితం చేయగల నాయకులుగా ఎదిగిన వారు ఇక్కడ లేకపోవడం కూడా దీనికి కారణం కావచ్చు. చొప్పదండి, గంగాధర్, రామడుగు, మండలాలు కరీంనగర్ జిల్లాలో ఉండగా, మల్యాల, కోడిమ్యాల మండలాలు జగిత్యాల జిల్లాలో, బోయినపల్లి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉంటాయి. మూడు జిల్లాల కూడలిగా ఉన్న చొప్పదండిలో గ్రామీణ రాజకీయాలు ఎక్కువ. కలింనగర్ జిల్లా నాయకుల ప్రభావం గల మండలాల్లో కరీంనగర్ కేంద్రంగా నాయకులు రాజకీయం నడుపుతున్నారు. అలాగే కోడిమ్యాల, మల్యాల మండలాల్లో జగిత్యాల నాయకుల ఆధ్వర్యంలో రాజకీయాలు నడుస్తున్నాయి. బోయినిపల్లి మండలం అటు సిరిసిల్ల, ఇటు కరీంనగర్ ల మధ్య అటూఇటూగా ఉంది.

- అగ్ర వర్ణాల అధిపత్యంలో పేరుకైయినా బడుగల గెలుపెది ?

పూర్తి గ్రామీణ నియోజకవర్గం అయిన చొప్పదండిలో రెడ్డి, వెలమ వర్గాల మధ్య ముందు నుండి పోటీ ఉంది. నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా, 2009 లోఏర్పడ్డ చొప్పదండిలో మోడీటీగా అప్పటి జిల్లాపరిషత్ ఛైర్మన్ సుద్దాల దేవయ్య ఎమ్మెల్యేగా గెలవగా, తెలంగాణ ఉద్యమంలో ఉన్న బొడిగె శోభ 2014 లో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి తరపున పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత 2018 లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో, పార్టీ లోని కొంత మంది అగ్రవర్ణ నాయకులతో విభేదించిన

## చంద్రబాబుకు బెయిల్ మంజూరు

- రాజమండ్రి జైలునుంచి విడుదల
- మీడియాతో మాట్లాడకుండా..ర్యాలీలు లేకుండా ఆంక్షలు
- నారాలోకేశ్, బాలకృష్ణ, బ్రాహ్మణి, దేవాన్షుల రాక
- జైలు వద్దకు భారీగా చేరుకున్న టిడిపి శ్రేణులు
- కాన్వాయ్ ద్వారా ఉండవల్లి నివాసానికి పయనం



వివరాలు 3లో..

## ప్రజానాడి




## దేశానికి దిక్సూచి తెలంగాణ మోడల్

### అభినవ చాణక్యుడు సీఎం కెసిఆర్

### ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ ప్రసంగంలో ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ అక్టోబర్ 31 (ప్రజా మంటలు) : అహింసా మార్గం ద్వారా రాష్ట్రాన్ని సాధించిన గాంధీ సీఎం కేసీఆర్ అని, మౌలిక సదుపాయాల కల్పన మరియు సంక్షేమం సీఎం కెసిఆర్ గారికి రెండు కళ్ళ లాంటివని ఎమ్మెల్సీ కవిత తన ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ ప్రసంగంలో అభివర్ణించారు. ఒకనాడు బీడు భూముల తెలంగాణ నేడు పచ్చని పొలాలతో సిరి సంపదలతో సస్యశ్యామలంగా వర్ధిల్లుతుందని, దానికి కారణం కెసిఆర్ దూరదృష్టి కారణమని, నా తెలంగాణ కోటి రతనాల వీణ , నేడు కోటి ఎకరాల మాగాణి అన్నట్లుగా పని చేసామనీ, మూడో సారి ప్రజల ఆశీర్వదిస్తారని నమ్మకం ఉందని, ఖచ్చితంగా మళ్లీ హాయాట్రిక్ కొట్టి, మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతాడాని అన్నారు.భారత దేశానికి తెలంగాణ అభివృద్ధి మోడల్ దిక్సూచి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అతి తక్కువ సమయంలో తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందని, తెలంగాణ సమ్మిళిత, సమగ్ర అభివృద్ధి సాధించిందని వివరించారు. పరిపాలనలో మానవీయ కోణాన్ని సీఎం కేసీఆర్ ఆవిష్కరిస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ను అభినవ చాణక్యగా అభివర్ణించారు. అహింసా మార్గంలో తెలంగాణను సాధించిన గాంధీ సీఎం కేసిఆర్ అని స్పష్టం చేశారు. ఒకప్పుడు బీడువారిన భూములను మిగతా 3లో..

## భౌతిక దాడులను ముక్త కంఠంతో ఖండించాలి

### సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్

### (రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి అక్టోబర్ 31 (ప్రజా మంటలు) : మెదక్ ఎంపీ, దుబ్బాక భారాస అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి భౌతిక దాడులను ప్రజ లంతా ముక్త కంఠంతో ఖండించాలనీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజాక్షేత్రంలో బీఆర్ ఎస్ పార్టీ ని ఎదుర్కో లేకనే కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు పాల్పడటం మొదలు పెట్టిందన్నారు. హత్యా రాజకీయాలు సమాజానికి మంచిది కాదని...ప్రజలను ఒప్పించి.. మెప్పించి ఓట్లు అడుక్కోవాలని సూచించారు. దాడులు చేసి భయోత్పతం సృష్టించు కోవాలను కోవడం ఎవరూ క్షమించరని చెప్పారు. తెలంగాణలో ఇలాంటి సంస్కృతి ఎన్నడూ లేదన్నారు. శాంతి యుతంగానే పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఉద్రేక పూరిత ప్రసంగాల తోనే కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి జరిగిందన్నారు. ఘటన మిగతా 3లో..

## కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉంది

- దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య యుద్ధం
- కాంగ్రెస్ హయాంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు
- బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఒకటే
- కొల్లాపూర్ బహిరంగ సభలో రాహుల్ కీలక వ్యాఖ్యలు



వివరాలు 3లో..

# జిల్లాలో అత్యధిక టీఆర్‌టీ దరఖాస్తులు

హైదరాబాద్, అక్టోబర్ 31 : ఉపాధ్యాయ నియామక పరీక్ష(టీఆర్‌టీ)కు ఇటీవల దరఖాస్తు గడువు ముగిసిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు హైదరాబాద్ జిల్లా నుంచి అత్యధికంగా 14,187 దరఖాస్తులు అందాయి. అతి తక్కువగా భూపాలపల్లి జిల్లాలో 1,338 మాత్రమే వచ్చాయి. రాష్ట్రవ్యా ప్తంగా 5,089 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. అందులో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 358 ఖాళీలు ఉండగా.. ఎక్కువ దరఖాస్తులు కూడా అదే జిల్లా నుంచి అందాయి. పెద్దపల్లి జిల్లాలో అతి తక్కువగా 43 పోస్టులు ఉన్నాయి. ఆ జిల్లా నుంచి 2,209 దరఖాస్తులు వచ్చాయి. అయితే 74 ఉద్యోగాలున్న భూపాలపల్లి జిల్లా నుంచి అతితక్కువదరఖాస్తులువచ్చాయి. మొత్తం మీద రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి 1,77,502 దరఖాస్తులు అందాయి. కొందరు అభ్యర్థులు తమ అర్హతను బట్టి రెండు, మూడు పోస్టులకు పోటీ పడతారు. 2017 టీఆర్‌టీతో పోల్చుకుంటే ఈ సారి దాదాపు లక్ష దరఖాస్తులు తగ్గాయి.

# సాక్షాలు కావాలా రాహుల్ : మంత్రి కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్31 :దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. దాడికి పాల్పడింది కాంగ్రెస్ కార్యకర్త అని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ.. దానిని కప్పిపుచుకునేందుకు నకిలీ ఫొటోలు, వీడియోలతో మభ్యపెట్టేందుకు ఆ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రభాకర్‌రెడ్డిపై దాడిచేసింది కాంగ్రెస్ గూండానే అంటూ.. ఆ పార్టీ కండువాతో ఉన్న నిందితుడి ఫొటోలను ఆయన పోస్ట్ చేశారు. ఇంకా ఆధారాలు కావాలా అని పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు



మహబూబ్‌నగర్,అక్టోబర్31 : రాష్ట్రంలో జరు గుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీ నుంచి స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. తాజాగా ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో వీహెచ్‌పీ నాయకుడు గుబ్బ భరత్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కలకొండ రాఘవేందర్ గుప్తా, విట్యాల రామేశ్వర్, గుండ్ల ప్రమోద్, కొ్ట్ర శ్రీనివాస్, వలకొండ చంద్రశేఖర్, దండు రాఘవేందర్, గౌడంపల్లి శ్రీనివాస్, శేఖర్ మహబూబ్‌నగర్ పట్టణంలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూడా డైరెక్టర్ వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు చెరుకుపల్లి రాజేశ్వర్, ఎదిరే ప్రమోద్ కుమార్, రేగూరి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా వెంకటేశ్వర్లు, భీమ శరత్ ఉన్నారు.

# పక్షపాతంగా వ్యవహరిస్తున్న పోలీసులు

- దుబ్బాకలో బిఆర్ఎస్ నాయకులు గుంపులుగా తిరిగితే ఏం చేశారు
- బిఆర్ఎస్‌లకేనా భద్రతా.. బిజెపి అభ్యర్థులకు అవసరం లేదా : ఎంఎల్ఏ రఘునందన్‌రావు



సిద్దిపేట,అక్టోబర్31 : పోలీసులు పూర్తి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం రఘునందన్ మాట్లాడుతూ "దుబ్బాక ఎన్నికలు ఇంత సెన్సిటివ్‌గా మారడానికి అక్కడ ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉండటమే కారణం. బీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వ్యక్తి బీజేపీ మద్దతుదారుడిగా మీడియాలో, నాతో చాట్ చేసినట్లు సోషల్ మీడియాలో అవుతున్న ప్రచారంపై పోలీసులు స్పందించాలి. బీజేపీ కార్యకర్తలు కనిపిస్తే కేసులు పెట్టే పోలీసులకు అధికార పార్టీ ఆగడాలు కనిపించడం లేదా ? బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు 4 + 4 సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించిన అడిషనల్ డీజీపీ, ప్రతిపక్ష ఎమ్మెల్యే అభ్యర్థులకు సెక్యూరిటీని ఎందుకు కల్పించడం లేదు. ప్రతిపక్షాలపై దాడులు చేయాలని ఎదుటి వారికి చెబుతున్నారా ?మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్న సమయంలో దుబ్బాకలో బీఆర్ఎస్ కార్యకర్తలు గుంపులు గుంపులుగా తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు. దుబ్బాక బంద్‌పై పోలీసుల రియాక్షన్ కోసం సాయంత్రం వరకు ఎదురు చూస్తాం. పోలీసులు స్పందించకుంటే దుబ్బాక పరిణామాలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. పోలీసులు పూర్తిగా ఏకపక్షంగా ప్రమోషన్ల కోసం, పైరవీల కోసం పాకులాడుతూ ప్రతిపక్ష ఎమ్మెల్యే అభ్యర్థులపై వివక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారు" అని రఘునందన్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భర్త సస్పెండ్‌తో భార్య రాజీనామా

కామారెడ్డి,అక్టోబర్31 : ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డిలో బీఆర్ఎస్ షాక్ తగిలింది. కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియ బీఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేశారు. సోమవారం ఆమె భర్త చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ నుండి అధిష్టానం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇందు ప్రియ కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పేసింది. రాజీనామాను పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్‌కు అందజేశారు. బీఆర్ఎస్‌కు టాటా చెప్పిన ఇందు ప్రియ, ఆమె భర్త చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హై దరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దంపతులు ఇందుప్రియ, చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ వంశీ, పలువురు యువకులు హస్తం కండువా కప్పుకున్నారు.

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఊరట



సంగారెడ్డి, అక్టోబర్31 : సుప్రీంకోర్టులో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఊరట లభించింది. ఆయనపై దాఖలైన కేసును మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. హైకోర్టు తీర్పును వెంటనే సవాల్ చేయకుండా ఆలస్యం చేశారని సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఈ విచారణను జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం చేపట్టింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో సుప్రీం కోర్టులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఊరట లభించింది. సుప్రీంకోర్టులో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఊరట లభించింది. ఆయనపై దాఖలైన కేసును మంగళవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. హైకోర్టు తీర్పును వెంటనే సవాల్ చేయకుండా ఆలస్యం చేశారని సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఈ విచారణను జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం చేపట్టింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో సుప్రీం కోర్టులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఊరట లభించింది.

# మూడోసారి సీఎం అయితే ఇంకో లక్ష కోట్లు సంపాదిస్తారు

14 సీట్లు గెలిపించండి. పాలమూరు ను పసిడి పంటల జిల్లాగా మార్చాలి అంటే మనవాడే కీలక పదవిలో ఉండాలి. ఇవాళ నన్ను కాంగ్రెస్ అధ్యక్షుడు గా.. అవకాశం ఇచ్చారు సోనియాగాంధీ. ఈ సారి.. 14 సీట్లు గెలిపించండి. మా ఆరు గ్యారెంటీ లే..మా అభ్యర్థులు. కేసీఆర్ కి బుద్ధి ఉందా. కాంగ్రెస్ వస్తే రైతు బంధు రాదు అని అనడానికి బుద్ధి ఉండాలి. రైతులకు15 వేలు.. భూమి లేని వాళ్లకు 12 వేలు ఇస్తాను అని సోనియాగాంధీ చెప్పింది వినలేదా..ఇందిరమ్మ ఇళ్ల ఇస్తాం.. దుబ్బాక లో వాళ్ళ అభ్యర్థి ని ఎవడో కత్తి తో పొడిచాడు. కేసీఆర్.కాంగ్రెస్‌మీదనెపంమోపుతున్నాడు.మేము కత్తులతో పొడిచే వాళ్ళమే అయితే.. నువ్వుని కొడుకు..అల్లుడు తిరిగే వాళ్ళా.. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన కుటుంబం మా పార్టీ. చిల్లర మల్లారా మాటలు మాట్లాడితే..చూస్తూ ఊరుకునేది లేదు' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వాలను పడగొట్టే ఉల్లి ఘాటు!

హైదరాబాద్-ప్రజామంటలు

నిత్యావసరాల ధరలు పెరుగుదలకు ప్రభుత్వాలను నిందించటం సహజం. సాధారణ పరిస్థితులలో ధరల పెరుగుదల ప్రభావం ప్రభుత్వాలపై అంతగా ఉండదు. కానీ ఎన్నికల వేళ ధరలు పెరిగితే మాత్రం ఇబ్బందిగా పరిణమిస్తుంది. నవంబర్‌లో ఐదు రాష్ట్రాల శాసనసభలకు, వచ్చే సంవత్సరం ఏప్రిల్-మే నెలల్లో లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉల్లి ఘాటు తప్పేలా లేదు. కొద్ది నెలల క్రితం ఉల్లి ధరలు ఆకాశాన్ని తాకి ఆ తర్వాత దిగి వచ్చాయి. ప్రజలు ఊపిరి పీల్చుకునే లోపే టమాటా ధరలు కొండెక్కాయి. ఎట్టకేలకు అవి సాధారణ స్థాయికి చేరడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఇంతలోనే ఉల్లి ధరలు మళ్లీ ఆకాశం వంక చూస్తున్నాయి. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉల్లి ధరల సెగకు గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురైన విషయాన్ని ఎవరూ మర్చిపోలేదు. 2010లో ఉల్లి ధరలు బాగా పెరిగాయి. దీంతో అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఎగుమతులను నిలిపేసి దిగుమతి సుంకాలను తగ్గించింది. అయినప్పటికీ చిల్లర వ్యాపారులు ఉల్లి ధరలను పెంచి విక్రయించారు. మూడు సంవత్సరాల తర్వాత కూడా ప్రజలు ఈ విషయాన్ని మరచిపోలేదు. 2013 ఆగస్టులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ, రాజస్థాన్ రాష్టాల్లో అధికారం కోల్పోయింది. దేశంలో స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తొలి కాంగ్రెసేతర జనతా పార్టీ ప్రభుత్వం కూడా ఉల్లి ధరల ధాటికి 1980 సార్వత్రిక ఎన్నికల్లో పతనమైంది. అందుకే ఇప్పుడు ఉల్లి ఘాటు పెరగటంతో కమలదళాన్ని కలవరపడుతోంది. దేశంలో సగటు ఉల్లి చిల్లర ధరలు ఏకంగా 57 శాతం పెరగడంతో రిటైల్ మార్కెట్లలో కిలో ఉల్లిని పాతిక రూపాయలకు విక్రయించాలని కేంద్రం గత శుక్రవారం నిర్ణయించింది. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం దేశంలో సగటున కిలో ఉల్లి ధర రూ.47కి చేరింది. గత సంవత్సరం ఇదే సమయంలో ఉల్లి ధర రూ.30 పలికింది. దేశ రాజధానిలో గత వారం ఉల్లిని రూ.40కి విక్రయించారు. అయితే ఈ పరిస్థితిని ప్రభుత్వం ముందే ఊహించి ఆగస్ట్ నుంచి ఉల్లిని కొనుగోలు చేసి నిల్వ చేసింది. ధరలు మరింత పెరగకుండా ఇప్పుడు రిటైల్ మార్కెట్లలో వినియోగదారులకు తక్కువ ధరకే వాటిని అందుబాటులో ఉంచినట్టు ప్రభుత్వం తెలిపింది. ఆగస్ట్ మధ్య నుంచి 1.7 లక్షల టన్నుల ఉల్లిని 22 రాష్ట్రాలలోని వేర్వేరు ప్రాంతాలలో నిల్వ చేసి ఉంచారు. ఆ నిల్వలను రిటైల్ మార్కెట్లలో ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ వంటి సహకార సంస్థలు, వాహనాల ద్వారా కిలో రూ.25కి సబ్సిడీ రేటుపై వినియోగదారులకు అందజేస్తున్నారు. రాజధాని ఢిల్లీలో కూడా సబ్సిడీ రేటుపై ఉల్లిని విక్రయిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు ఆలస్యమైంది. దీంతో పంట ఆలస్యంగా చేతికి వచ్చింది. ఖరీఫ్ పంట ఇప్పటికే మార్కెట్‌కు చేరాల్సి ఉండగా ఇంకా రాలేదు.



మరోవైపు నిల్వ చేసిన రబీ ఉల్లి నిల్వలు ఖాళీ అవుతున్నాయి. దీంతో సరఫరా పరిస్థితి సంక్లిష్టంగా మారింది. ఫలితంగా అటు హోల్‌సేల్ మార్కెట్‌లోనూ, ఇటు రిటైల్ మార్కెట్‌లోనూ ఉల్లి ధరలు పెరిగాయి. ఈ సంవత్సరం ఉల్లిని రెట్టింపు పరిమాణంలో నిల్వ చేశామని, దీనివల్ల దేశీయంగా ఉల్లి లభ్యత పెరిగి రాబోయే రోజుల్లో ధరలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం ఆశాభావంతో ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ ద్వారా వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఐదు లక్షల టన్నుల ఉల్లిని నిల్వ చేసింది. రాబోయే రోజుల్లో మరో రెండు లక్షల టన్నులు సేకరించాలని భావిస్తోంది.

# తెలంగాణలో నియోజకవర్గాల కథ కమామిషు!



హైదరాబాద్, అక్టోబర్ 31 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ నియోజకవర్గాలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు వేటికవే ప్రత్యేకమైనవి. అయితే మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎక్కడ ఎక్కువ మంది ఓటర్లున్నారు? ఎక్కడ తక్కువ మంది ఉన్నారు? అనే విషయాలు ఆసక్తిని కలిగిస్తాయి. అక్టోబర్ 4న ఎలక్షన్ కమిషన్ వెల్లడించిన ఓటర్ల జాబితా ప్రకారం తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,17,17,389. ఇందులో పురుషులు 1,58,71,493, మహిళలు1,58,43,339. అక్టోబర్ 30 వరకు ఓటర్ నమోదుకు అవకాశం ఉండడంతో ఓటర్ల సంఖ్యలో కొద్దిపాటి మార్పులు ఉండొచ్చు. తెలంగాణలో ఓటర్ల సంఖ్య పరంగా అతి పెద్ద అసెంబ్లీ నియోజకవర్గం శేరిలింగంపల్లి. ఓటర్ల సంఖ్యపరంగా అతి చిన్న నియోజకవర్గం భద్రాచలం.తెలంగాణలో ఎక్కువ మంది ఓటర్లున్న నియోజకవర్గమైన శేరిలింగంపల్లి రంగారెడ్డి జిల్లాలో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్న ఈ శాసనసభ నియోజకవర్గంలో మొత్తం 6,98,079 మంది ఓటర్లున్నారు. ఇక్కడ పురుష ఓటర్లు 3,70,301 మంది, మహిళా ఓటర్ల సంఖ్య 3,27,636. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 142 మంది ఉన్నారు. పెద్ద సంఖ్యలో ఓటర్లు ఉండడంతో 622 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు ఇక్కడ. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ (డీలిమిటేషన్) తరువాత 2009లో కొత్తగా ఏర్పడిన ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం ఆరికపూడి గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2018 ఎన్నికలలో ఆయన టీఆర్ఎస్(ప్రస్తుతం బీఆర్ఎస్) నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఓటర్ల సంఖ్య ప్రకారం శేరిలింగంపల్లి తర్వాతి స్థానాల్లో కుత్బుల్లాపూర్, మేడ్చల్, ఎల్బీనగర్, రాజేంద్ర నగర్ ఉన్నాయి. కుత్బుల్లాపూర్‌లో 6,69,253 మంది, మేడ్చల్‌లో 5,95,382 మంది, ఎల్బీనగర్‌లో 5,66,814 మంది, రాజేంద్ర నగర్‌లో 5,52,363మంది ఓటర్లు ఉన్నారు. మహేశ్వరంలో 5,17, 241 మంది, ఉప్పల్‌లో 5,10,187 మంది ఓటర్లున్నారు. రాష్ట్రం లోని మరే అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఓటర్ల సంఖ్య 5 లక్షలు దాటలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం(ఎస్టీ) నియో జకవర్గం ఓటర్ల సంఖ్య పరంగా తెలంగాణలోనే అత్యంత చిన్న అసెంబ్లీ నియోజకవర్గం.ఇక్కడ మొత్తం 1,45,964 మంది ఓటర్లు ఉన్నా రు. అందులో 70,151 మంది పురుషులు, 75,909 మంది మహిళలు. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఈ నియోజకవర్గంలో నలుగురున్నారు. ఈ నియో జకవర్గంలోమొత్తం176 పోలింగ్‌కేంద్రాలనుఎన్నికల కమిషన్ ఏర్పాటు చేస్తోంది. భద్రాచలం నుంచి ప్రస్తుతం పొడెం వీరయ్య ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2018 ఎన్నికలలో ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. భద్రాద్రి జిల్లాలోనే అశ్వారావుపేట(ఎస్టీ) నియోజకవర్గం లోనూ ఓటర్ల సంఖ్య తక్కువే. ఈ నియోజకవర్గంలో 1,53,757 మంది ఓటర్లున్నారు. రెండు లక్షల కంటే తక్కువ సంఖ్యలో ఓటర్లున్న నియోజక వర్గాలలో ఖమ్మం జిల్లాలోని వైరా(ఎస్టీ), భద్రాద్రి జిల్లాలోని పినపాక (ఎస్టీ), సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, కామారెడ్డి జిల్లాలోని జుక్కల్(ఎస్సీ), నిజామాబాద్ జిల్లాలోని బాన్స్‌వాడ, మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి(ఎస్సీ), చెన్నూరు(ఎస్సీ) ఉన్నాయి. రెండు లక్షల మంది కంటే తక్కువ ఓటర్లున్న ఈ 9 నియోజకవర్గాలలోనూ పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ.ఎక్కువ సంఖ్యలో ఓటర్లున్న నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలో 2018 ఎన్నికలలో 48.61 శాతం మందే తమ ఓటు హక్కు వినియోగిం చుకో గా, అత్యల్ప సంఖ్యలో ఓటర్లున్న భద్రాచలం నియోజకవర్గంలోమాత్రం 80.41 శాతం పోలింగ్ నమోదైంది. శేరి ంగంపల్లి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మూడు సార్లు ఎన్నికలు జరగ్గా ఆరికపూడి గాంధీ రెండు సార్లు గెలిచారు. 2014లో టీడీపీ, 2018లో టీఆర్ఎస్ నుంచి గెలవగా అంతకంటే ముందు 2009లో కాంగ్రెస్ నుంచి భిక్షపతి యాదవ్ ఇక్కడ విజయం సాధించారు. భద్రాచలం నియోజకవర్గానికి 1952 నుంచి ఎన్నికలు జరుగుతుండగా ఒక్కసారి మినహా అన్నిసార్లూ వామపక్షాలు, కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించారు. 1952 నాటి తొలి ఎన్నికలలో కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థి గెలిచారు.

# ప్రచారంలో తామే ముందు..నేడు బిజెపి అభ్యర్థుల ఫైనల్

- కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయం : బిజెపి ఎంపి లక్ష్మణ్



న్యూఢిల్లీ,అక్టోబర్31 : తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో తాము ముందున్నామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రేపు (బుధవారం) తెలంగాణ, రాజస్థాన్ అభ్యర్థుల లిస్ట్ ఫైనల్ చేస్తామని తెలిపారు. బీసీ సీఎం ప్రకటనపై అనూహ్య స్పందన వస్తోందన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. భౌతిక దాడులను ఖండిస్తున్నామన్నారు. వివేక్ వెంకటస్వామిపై గత ఆరు నెలల నుంచి మీడియాలో ప్రచారం చేస్తున్నారని.. కానీ వివేక్ బీజేపీలో ఉంటారని స్పష్టం చేశారు. మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి చక్కటి మ్యానిఫెస్టో ఇచ్చారన్నారు. ఆరు నెలలుగా వివేక్‌పై ప్రచారం జరుగుతూనే ఉందని.. వారు ఖండిస్తూనే ఉన్నారని తెలిపారు. కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి ఎందుకు మాట మార్చారో ఆయన్నే అడగాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విదేశాల నుంచి రాగానే .. ఎక్కడెక్కడ పోటీ అనేది స్పష్టత వస్తుందని తెలిపారు. తెలంగాణలో జనసేనతో పొత్తు ఉంటుందని మరోసారి చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ నేతృత్వంలో బీజేపీని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. మూడోసారి మోడీ పీఎం కాకుండా ఈ పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లల్లో చీలిక తెచ్చేందుకు కాంగ్రెస్‌ను బీఆర్ఎస్‌ను పావుగా వాడుకుంటోందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల డీఎన్ఏ ఒక్కటే అన్నారు. కుటుంబ వారసత్వ రాజకీయాలకు పర్యాయ పదాలు కాం గ్రెస్, బీఆర్ఎస్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కాం గ్రెస్, బీఆర్ఎస్‌లు కలిసి గేమ్ ఆడుతున్నా యన్నా రు. బీజేపీని బూచిగా చూపిస్తున్నారని మండిప డ్డారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే అని అన్నారు. మతోన్మాద ఎంఐఎంకు పాలు పోయొద్దన్నారు. కాంగ్రెస్ కరెంట్ హామీలు ప్రజలను అంధకారంలోకి నెట్టేస్తున్నాయన్నారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ 6 గ్యారంటీ లను చూసి మోసపోవద్దని సూచిం చారు. పదేళ్ల యూపీఏ పాలనలో భ్రష్టు పట్టించారని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక నుంచి తెలంగాణకు డబ్బులు తెస్తోందని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు.

# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు రాజీనామా
- ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ సమక్షంలో చేరనున్న జలగం?



ఖమ్మం,అక్టోబర్3 :ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి సీనియర్ నేత, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు రాజీనామా చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానానికి రాజీనామా లేఖను పంపించారు. నేడు ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జలగం వెంకట్రావు ఢిల్లీకి చేరుకున్నారు. వీరి సమక్ష్యంలో వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. గత కొంతకాలంగా పార్టీపై జలగం వెంకట్రావు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. సీఎం కేసీఆర్‌ని కలవడానికి పలుమార్లు అపాయింట్‌మెంట్ అడిగిన పట్టించుకోకపోవడంతో పార్టీకి గుడ్ బై చెప్పేందుకు జలగం సిద్ధమయ్యారు. దీనికితోడు కొద్దిరోజుల క్రితం ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో కూడా సీఎం కేసీఆర్ తనకు మొండిచేయి చూపించడంతో జలగం వెంకట్రావు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం టికెట్ ఇస్తుం దని జలగం వెంకట్రావు ఆశించాడు. కానీ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న తనను సీఎం కేసీఆర్ పట్టించుకోకపోవడంతో తన అనుచరులతో సమావేశం అయి కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలు కూడా తనను గత కొద్దిరోజులుగా సంప్రదిస్తుడడంతో తన రాజకీయ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ అయితేనే కరెక్ట్ అని హస్తం పార్టీలో చేరేందుకు జలగం వెంకట్రావు మార్గం సుగమం చేసుకున్నారు. జలగం సొంత గూటికి చేరుతుండడంతో ఆయన అనుచరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జలగం కాంగ్రెస్ పార్టీలో చేరితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హస్తం పార్టీ బలం మరింత పెరగనున్నది. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ టికెట్ పెండిగ్‌లో పెట్టడంతో జలగం వెంకట్రావుకు పార్టీ టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ముమ్మర ప్రచారం జరుగుతోంది. జలగం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


# ప్రజాస్వామ్యంలో దాడులు తగదు

- సిఎం దగ్గర పనితరం... పగతనం కనపడదు
- చిల్లర రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెబుతారు : మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్,అక్టోబర్31 : ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నం గురించి విపక్షనేతలు దిగజారి మాట్లాడుతున్నారని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సీనియర్ నాయకులు కూడా చిల్లర మాటలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు. గతంలో ఇలాంటి ఘటనలు జరగలేదని చెప్పారు. హైదరాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మంత్రి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. చిన్న పేగుకు నాలుగు చోట్ల గాయం కావడంతో తొలగించారని తెలిపారు. రాజకీయాలను అపహాస్యం చేసేలా విపక్షాల తీరు ఉన్నదని విమర్శించారు. సీఎం కేసీఆర్‌కు పనితనం తప్ప.. పగతనం లేదన్నారు. బీఆర్ఎస్ మొదటి నుంచి ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్నదని స్పష్టం చేశారు. ప్రజలను రెచ్చగొట్టి అల్లర్లు చేయాలని ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాజకీయాల్లో దాడులకు తావులేదని చెప్పారు. నేతలపై దాడులను తెలంగాణ సమాజం హర్షించదని తెలిపారు. ప్రభాకర్ రెడ్డి ఘటనపై విచారణ జరుగుతున్నదని, దాడి వెనుక ఉన్న కుట్రను పోలీసులు తేల్చుతారని చెప్పారు.

# దుబ్బాకలో బంద్ ప్రశాంత్



సిద్దిపేట,అక్టోబర్31 : దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. వ్యాపార, దుకాణాలు, పాఠశాలలు, మార్కెట్లు స్వచ్ఛందంగా మూసివేశారు. దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. హత్యాయత్నానికి పాల్పడిన నిందితులు, రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆలయా లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబ్బాక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూమృత్యుంజయ హోమం, ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలోని దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్, రాయపోల్, భూంపల్లి, చేగుంట, నార్సింగి మండలాల్లోబంద్ ప్రశాంతంగా కొనసాగుతున్నది.

## అభివృద్ధే చేసే వారికే పట్టం కట్టండి

(మొదటిపేజీ తరువాయి)

వారు సాటి మానవులు కాదా..? స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో కాంగ్రెస్ ఈ ఆలోచన చేసి ఉంటే దళిత సమాజం ఇన్ని బాధలు పడేది కాదు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దు.. ఇంకా ఎన్ని యుగాలు ఉండాలి దళితులు ఇలా. ఇవన్నీ ఆలోచించి దళితబంధు తీసుకొచ్చాం. గిరిజన బిడ్డలు మా తండాలో మా రాజ్యం కావాలని ఏండ్ల పాటు కొట్లాడారు. కానీ ఎవరూ చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చింది. ఎన్నికలు రాగానే గోల్ మాల్ చేయాలి. మందుసీసాలు సరఫరా చేయాలనేది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల పని. అది ప్రజాస్వామ్యం కాదని కేసీఆర్ పేర్కొన్నారు.

## కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతావా?

(మొదటిపేజీ తరువాయి)

నుండి పోటీ చేయాలి. కొడంగల్‌లో చెల్లని నువ్వు కామారెడ్డిలో చెల్లుతవా' అని మంత్రి ప్రశ్నించారు. 'మాచారెడ్డి మండలం ఉద్యమాల గడ్డ. గత ప్రభుత్వాలు బాగా పని చేసి ఉంటే ఇప్పుడు ఇంత గోస ఉండేది కాదు. 11 దఫాలు 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్ల రైతుబంధు సాయం అందించిన నాయకుడు కేసీఆర్. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త. ఇప్పుడు 24 గంటల కరెంట్. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తెలంగాణకు వచ్చి తమ రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇస్తున్నామని అన్నారు. అది చూసి మన రైతులు ముక్కున వేలేసుకున్నరు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మళ్లీ చీకటి రోజుల్లోకి వెళ్తాం. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలి' అని మంత్రి కేటీఆర్ సూచించారు. 'మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3 వేల చొప్పున అర్హులైన ఆడబిడ్డలకు ఇస్తాం. కేసీఆర్ బీమా పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన అన్ని కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పిస్తాం. ఇప్పుడు తెలంగాణలో 3.5 కోట్ల టన్నుల వరి ధాన్యం పండించే స్థాయికి ఎదిగాం. దేశంలో వరి ధాన్యం ఉత్పత్తిలో ఒకప్పుడు 15వ స్థానంలో ఉన్న మనం ఇప్పుడు మొదటి స్థానానికి చేరాం. అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం ఇస్తాం. మన రాష్ట్రంలో మనిషి పుట్టుక నుంచి చనిపోయే వరకు 'కేసీఆర్ పథకాలు ఉన్నాయి' అని మంత్రి చెప్పారు. 'తెలంగాణలో హనుమంతుని గుడిలేని ఊరు లేదు. కేసీఆర్ పథకం లేని కుటుంబం లేదు. కార్యకర్తలే కథానాయకుల్లా మారి ప్రజల ఓట్లు వేసే విధంగా ప్రయత్నం చేయాలి. రాష్ట్రంలో ఎక్కడాలేని భారీ మెజారిటీ కామారెడ్డి నుంచి రావాలే. 30 రోజులు కార్యకర్తలందరూ కష్టపడి పనిచేయండి. కామారెడ్డిని సిరిసిల్ల కంటే ఎక్కువ చూసుకుంటా' అని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రితోపాటు ప్రభుత్వ విప్ గంప గోవర్దన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, ఫుడ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ తిర్మల్ రెడ్డి ఉన్నారు.

## దేశానికి దిక్సూచి తెలంగాణ మోడల్

(మొదటిపేజీ తరువాయి)

పచ్చని పంటపొలాలుగా తీర్చిదిద్ది దేశానికి సీఎం కేసీఆర్ స్ఫూర్తినిచ్చారన్నారు. కవిత తన ప్రసంగంలో ఇంకా, ప్రకృతి ఇచ్చిన వనరులను సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ ముందుందని అన్నారు. తెలంగాణ శాంతిసామరస్యానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్క మతకల్లోలం కూడా జరగలేదని గుర్తు చేశారు. తెలంగాణ మోడల్ అంటే ఆర్థిక గణాంకాలు కాదని... అది మారిన తెలంగాణ జీవన స్థితిగతులని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యం పాటిస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ముందుకెళ్తోందని, అన్ని రంగాల్లో తెలంగాణను సీఎం కేసీఆర్ అగ్రగామిగా నిలిపారని వివరించారు. అయితే, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలోన్న 10 జిల్లాల్లో 9 వెనుకబడిన జిల్లాలు ఉండేవని, రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉండేదని ప్రస్తావించారు. 2700 మెగావాట్ల విద్యుత్తు కొరత ఉండేదని, విద్యుత్తు లేక పరిశ్రమలను వారంలో రెండు రోజులపాటు మూసివేసేవారని, తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండేదని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సమూలమైన సంస్కరణల ద్వారా పూర్తిగా ఆ పరిస్థితులను మార్చివేశారని స్పష్టం చేశారు. విద్యుత్తు మిగులు సాధించామని, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రెండో స్థానానికి చేరిందని అన్నారు.2014లో రూ. 62లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర బడ్జెట్ ఇప్పుడు రూ. 2 లక్షల 94 వేల కోట్లకు చేరుకుందని గుర్తు చేశారు. తాగునీటిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.36 వేల కోట్లు ఖర్చు చేసిందని,మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ కల్పించామని చెప్పారు. విద్యుత్తు రంగంలో రూ.38 వేల కోట్లు ఖర్చు చేశామని, 2014లో 7778 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తయ్యేదని, ఇప్పుడు 18453 మెగావాట్లను ఉత్పత్తి చేసే సామర్థ్యానికి చేరుకున్నామన్నారు. పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిలోనూ తెలంగాణ ఎంతో ముందుందని పేర్కొన్నారు. తలసరి విద్యుత్తు వినియోగం 2126 యూనిట్లకు చేరిందని, ఇది దేశంలోనే అత్యధికమని ప్రస్తావించారు. పర్యావరణ సవాళ్లను అధిగమించడానికి 280 కోట్ల మొక్కలు నాటామని, అందుకు తెలంగాణకు హరితహారం కింద రూ.10 వేల కోట్లను ఖర్చు చేశామన్నారు. ప్రతీ గ్రామంలో నర్సరీని నెలకొల్పామని, ప్రపంచంలో ఈ విధానం ఎక్కడా లేదని స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేయడానికి అనుమతులు ఇస్తున్నామని, టీఎస్ ఐపాస్ విధానం ద్వారా కేవలం 15 రోజుల్లోనే అనుమతులను ఇస్తున్నామని, ఆలోగా అనుమతులు రాకపోతే పరిశ్రమను స్థాపించుకునే వెసులుబాటును కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని వివరించారు. మహిళా రిజర్వేషన్ల చట్టం పోస్ట్ డేటెడ్ చెక్కు అని, పార్లమెంటు ఆమోదించిన తర్వాత కూడా రిజర్వేషన్ల చట్టం అమలు కావడం లేదని కల్వకుంట్ల కవిత ఆక్షేపించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు పోస్ట్ డేటెడ్ చెక్కు లాంటిదనివిమర్శించారు.కేంద్రంలోఅధికారంలోఉన్న పార్టీ మహిళా రిజర్వేషన్ చట్టం ద్వారా ప్రయోజనాలు పొందాలని ప్రయత్నించిందని అన్నారు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల నుంచే చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్లు వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పారు. కేంద్రానికి చిత్తశుద్ధి లేదని, అన్ని పార్టీలు డిమాండ్ చేసినా ఓబీసీ కోటా కూడా కల్పించలేదని తప్పుబట్టారు.

## భౌతిక దాడులను ముక్త కంఠంతో ఖండించాలి

(మొదటిపేజీ తరువాయి)

జరిగి 24 గంటలు గడిచిన రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఎవరూ ఖండించలేదన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఘటనపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆగడలను కట్టడి చేయాలన్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో నెత్తుటి మరకలు పూస్తున్నారని ఆరోపించారు. ప్రజలంతా ప్రభాకర్ రెడ్డి పై దాడి ఘటనను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కొప్పుల ఈశ్వర్ అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఎంపీపీ చిట్టిబాబు జెడ్పీటీసీ అరుణ మార్కెట్ చైర్మన్ రాజేశ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, నాయకులు శేఖర్, మల్లేశం, వేణు, కార్తీక్, శ్యామ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉంది

### కొల్లాపూర్ బహిరంగ సభలో రాహుల్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్టోబర్31 : తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. రెండో విడత ప్రచారంలో భాగంగా రెండు రోజుల నుంచి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణలో పర్యటించారు. ఇవాళ.. ప్రియాంక గాంధీ పర్యటించాల్సి ఉండగా.. అనారోగ్య కారణాలతో చివరి నిమిషంలో కొల్లాపూర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. దీంతో ఉమ్మడి మహమూబ్ నగర్‌లోని కాంగ్రెస్ కొల్లాపూర్ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. కొల్లాపూర్ సభ అనంతరం మేడ్చల్, మల్కాజ్ గిరి, కుత్బుల్లాపూర్ సభల్లో రాహుల్ పాల్గొని ప్రసంగిస్తారు. ప్రియాంక గాంధీ పర్యటన రద్దవ్వడంతో ఒక్కరోజు ముందుగానే తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీ.. కొల్లాపూర్ సభలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. వాస్తవానికి ఇక్కడకు ప్రియాంక గాంధీ రావాలని.. కానీ, తాను ఇక్కడకు వచ్చానని.. ఇది రాజకీయ అనుబంధం కాదని.. కుటుంబ అనుబంధమంటూ తెలిపారు. ఈ రోజు కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ సమావేశం ఉన్నా.. తమ దగ్గరికి రావాలన్న ఉద్దేశంతో వచ్చానంటూ తెలిపారు. ఈ ఎన్నికల్లో దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య పోరు జరగబోతుందని రాహుల్ పేర్కొన్నారు. ఒకవైపు కేసీఆర్ కుటుంబం.. మరోవైపు యావత్ తెలంగాణ సమాజం.. మహిళలు, నిరుద్యోగులు ఉన్నారంటూ రాహుల్ పేర్కొన్నారు. దొరల తెలంగాణలో ఏం జరుగుతోందో అందరికీ తెలిసిందేనంటూ తెలిపారు. ఈ ప్రభుత్వం అందరినీ మోసం చేసిందని.. అవినీతికి పాల్పడిందంటూ పేర్కొన్నారు. బీఆర్ఎస్.. బీజేపీ లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాయంటూ తెలిపారు. తమది దొరల పాలన కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని.. పేదలకు భూములు పంచామని రాహుల్ గాంధీ తెలిపారు. తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామని తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్, సింగూర్ ప్రాజెక్టులు నిర్మించామని తెలిపారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ధరణి ఫోర్టల్ వల్ల నష్టం జరిగిందని తెలిపారు. కేవలం కేసీఆర్ కుటుంబానికి, వాళ్ల ఎమ్మెల్యేలకే లాభం చేకూరిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కలలు కన్నది దొరల తెలంగాణ కోసం కాదని.. ప్రజల తెలంగాణ కోసమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రభుత్వం సంస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. అందరినీ అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలు బీఆర్ఎస్ .. కాంగ్రెస్ మధ్యనే జరుగుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఒకటేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కావాలని సీబీఐ, ఈడీ లాంటి సంస్థలతో దాడులు చేపిస్తున్నారని.. వారికి సంబంధించిన వారిపై మాత్రం దాడులు లేవని తెలిపారు. ఎంఐఎం బీజేపీ కోసమే అంతటా ఎన్నికల్లో పోటీ చేస్తుందని రాహుల్ పేర్కొన్నారు.

# అన్ని వర్గాల చూపు బిఆర్ఎస్ వైపే

- బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు పుశ్వంత్‌రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్31 : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల చూపు పార్టీ వైపే ఉందని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద పద్మారావు నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రటరీ అనుగు పుశ్వంత్ రెడ్డి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో ఃఖీూ పా ర్టీలో చేరారు. మంత్రి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారంలో ఉన్నంత కాలం అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని, మళ్లీ ఇప్పుడు మరొక్క చాన్స్ అంటూ వస్తున్నారని విమర్శించారు. జనం మోసకారి కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని చెప్పారు. అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఐఅఖీ నాయకత్వాన్ని, తెలంగాణ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. తిరిగి అధికారంలోకి రావడం, హ్యాట్రిక్ సాధించడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ ఃఖీూ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, జనరల్ సెక్రెటరీ మహేందర్, నాయకులు ఏసూరి మహేష్, మినుముల సురేష్ తదితరులు ఉన్నారు.

**నిర్మల్‌లో మంత్రి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో చేరికలు**

నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతున్నది. సీఎం కేసీఆర్ సారథ్యంలోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. మంగళవారం సోన్ మండలం కడ్తాల్ గ్రామానికి చెందిన యువసేన యూత్, రెబల్ స్టార్ యూత్, గరుడ యూత్, హల్ చల్ యూత్, శ్రీరామ్ యూత్, రెబల్ యూత్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీకి చెందిన మహిళలు100 మంది మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మామాడ మండలం పులిమగుడుగు గ్రామం, నిర్మల్ పట్టణంలోని మహాలక్ష్మి వాడకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు గులాబీ జెండాకు జై కొట్టారు. వీరందరికీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యమల పరిష్కారమే ప్రధాన ఎజెండగా పని చేస్తున్నామన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో ఎలాంటి కుట్రలు చేస్తున్నాయో ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయడు సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన నాగం జనార్ధన్‌రెడ్డి మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్ రెడ్డికి కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగం మద్దతుదారులు కూడా భారీ సంఖ్యలో కారెక్కారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాగం జనార్ధన్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేశారు. వైఎస్ హయాంలో ఓబులాపురం మైనింగ్ కుంభకోణంపై పోరాటం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. బీజేపీలో కొంతకాలం పనిచేశారు. తరువాత 'తెలంగాణ నగారా' పార్టీని స్థాపించారు. ఆ తరువాత కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఇవాళ బీఆర్ఎస్‌లో చేరారు.

# సాగర్ ఆయకట్టుకు శాశ్వత పరిష్కారం

### కాంగ్రెస్ కల్లబొల్లి మాటలతో బోల్తా కొట్టొద్దు

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిఎం కెసిఆర్ ప్రచారం

నల్లగొండ,అక్టోబర్31 : నాగార్జున సాగర్ ఆయకట్టు రైతుల సాగునీటి కష్టాలను తొలగించేందుకు అద్భుతమైన పథకాన్ని తీసుకురాబోతున్నట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు.డిండి ప్రాజెక్టు పూర్తితో ఈ ప్రాంత ప్రజల సాగు కష్టాలు తొలగిపోతాయని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిఎం సుడిగాలి పర్యటనలతో ప్రచారం నిర్వహించారు. మిర్యాలగూడలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఎన్నికల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజలు ఎన్నేళ్లు కొట్లాడాలి.. ఎందుకు ఎట్లాడాలి .. ప్రజల ఖర్మనా దేని కోసం కొట్లాడాలి ? నేను అందరికీ ఒక మాట ఇస్తున్నా. మిర్యాలగడ్డ మీదనుంచి చెబుతున్నా. కృష్ణానదిలో ఈ సారి నీళ్లు తక్కువ వచ్చాయి. కర్నాటకలో ఆపుకున్నరు. శ్రీశైలం దాకా వచ్చినయ్. సాగర్‌కు బొట్టు రాలే. ఉన్నదాంట్లో సర్దుతున్నాం. మంచినీళ్లకు, వ్యవసాయానికి ఇస్తున్నాం. ప్రతి సందర్భంలో ఈ బాధ ఉంటుంది. ఈ బాధ శాశ్వతంగా తీరే ఆలోచన బీఆర్ఎస్ చేస్తున్నదని అన్నారు. గోదావరిలో పుష్కలమైన జలాలు ఉన్నాయ్. మనం కాళేశ్వరం కట్టుకున్నాం. ఆసిఫ్‌నగర్ కెనాల్ ఉందో.. దాని ద్వారా తెస్తే డైరెక్టర్‌గా నల్లగొండ ఉదయసముద్రానికి నీళ్లు వస్తయ్. దాని నుంచి పెద్దదేవులపల్లి చెరువులోకి నీరు తీసుకురావొచ్చు. దాంతో శాశ్వతంగా సాగర్ ఆయకట్టు రైతుల బాధ తీరుతుంది. దాదాపు స్కీమ్ అంతా రెడీ అయ్యింది. బీఆర్ఎస్ ఎన్నికల్లో గెలిస్తే చేసే పనేంటంటే.. గోదావరికి లింక్ చేస్తాం. ఏ సంవత్సరంలో నీళ్లు తక్కువ వచ్చినా.. ఏ పంటకు తక్కువ నీళ్లున్నా ఆ కాలువ ద్వారా బ్రహ్మాండంగా నీళ్లను తెచ్చుకుందాం. శాశ్వతంగా సాగర్ ఆయకట్టు రైతుల పీడవదిలిపోతుంది. ఈ పద్ధతుల్లో ఆలోచించాలి. ఉత్తమ్ కుమార్‌రెడ్డి పెద్దమనిషి. ఆయన చెబుతున్నడు ప్రజలు కట్టే అమూల్యమైన పన్నుల డబ్బులను రైతుబంధు రూపంలో ఇచ్చి కేసీఆర్ దుబారా చేస్తున్నడు అని చెబుతున్నడు. రైతుబంధుకు డబ్బులు ఇస్తే దుబారనా? ఇది కాంగ్రెస్ పార్టీ మనస్తత్వం. వాళ్ల వైఖరి' అంటూ విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు ఏమంటున్నడు అంటే.. కేసీఆర్ అనవసరంగా 24గంటల కరెంటు ఇస్తున్నడు.. అది వేస్ట్.. ఇవ్వకూడదు.. రైతులకు మూడు గంటలు ఇస్తే సరిపోతది రైతులకు అంటున్నడు. వాళ్ల దృక్పథం అది. కర్నాటకలో 24 గంటల కరెంటు ఇస్తామని గెలిచారు. చివరకు ఇప్పుడు ఐదుగంటల కరెంటు ఇస్తున్నరు. అక్కడో ఉప ముఖ్యమంత్రి శివకుమార్ అనెటాయన ఉన్నడు. మొన్న మనదగ్గరికి వచ్చిండు. కేసీఆర్ నువ్వు కావాలంటే మా కర్నాటకు రా.. మా అందం చూడు ఇగ.. మేం ఐదుగంటల కరెంటు ఇస్తున్నం అంటున్నడు. ఇక్కడ 24గంటలు కరెంటు ఇస్తున్నం సన్నాసి.. నీ ఐదుగంటలకు నేనేమి రావాలి.. చెప్పేందుకు కనీసం సిగ్గుపడాలి చెప్పాను. ఈ విధంగా ఆ పార్టీ వైఖరి, దృక్పథం ఉంటదని అన్నారు. ప్రజాసంక్షేమం కోసం పని చేస్తున్న వారిని గెలిపించి ప్రోత్సహించాలని సీఎం కేసీఆర్ పిలుపు నిచ్చారు. నేను చెప్పేమాటలను దళితబిడ్డలు, దళిత మేధావులు ఆలోచన చేయాలన్నారు.. దళితబంధు పథకాన్ని పుట్టించిందే కేసీఆర్. ఎవడూ చేయలేదు. ఒకటే రోజు చేయకపోవచ్చు.. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంత లేకపోవచ్చు. కానీ ఆ నినాదం వస్తే.. వారిలో ఆత్మవిశ్వాసం రావాలి.. దఫాల వారీగా అయినా సరేనని కంకణం కొట్టుకొని ఇంటికి రూ.10లక్షలు ఇచ్చేలా దళితబంధు కార్యక్రమాన్ని తీసుకువచ్చాం. దళిత సమాజం ఆలోచన చేయాలి. ఇలా చేసే వారిని ప్రోత్సహించాలి.. గెలిపించాలని పిలుపునిచ్చారు. ఒరవడిలోపడి కొట్టుకుపోవద్దు. గెలిపిస్తే ఇంకా చేయాలని అనిపిస్తుంది. గతంలో బ్యాంకుల్లో అప్పులుంటే.. బ్యాంకుల వాళ్లు తలుపులు తీసుకొని పోతుండే. గవర్నమెంట్ కూడా వారికి సపోర్టు చేస్తుండే. కానీ రైతు పరిస్థితి మెరుగుపరచాలని ఎన్నడూ ఏ పార్టీ ప్రభుత్వం ఆలోచించలేద న్నారు. గ్రామాలు, పల్లెలు ఎట్లా కళకళలాడాలి ? పచ్చదనం ఎట్లా ఉండాలని ఒక్కొక్క కార్యక్రమాలు నిర్ణయించాం. ఆడబిడ్డల గోస తీరాలని, దూప తీరాలని మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన మంచినీళ్లు తెచ్చుకున్నాం. కరెంటు బాధను శాశ్వతంగా దూరం చేసుకున్నాం. ఈ జిల్లాకు చెందిన కరెంటు మంత్రి జగదీశ్‌రెడ్డి, భాస్కర్‌రావు ముందుకువచ్చి దామరచర్లను చూపించడంతో రూ.30వేలకోట్లతో అల్ట్రామెగా పవర్‌ప్లాంట్ రూపుదిద్దు కుంటున్నది. ఈసారి భాస్కర్‌రావును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిస్తే భాస్కర్‌రావు కోరిన కోర్కెలు నెరవేరుస్తా. అక్కడి నిరుద్యోగులకు పవర్ఎ÷-లాంట్‌లో ఉద్యోగాలు వచ్చేలా చేయిస్తా. మంచిపనులు కోసం తపించే.. మంచి నాయకుడు ఎప్పుడు ఉన్నా వారిని గెలిపించే ప్రయత్నం జరగాలని అన్నారు. ఇవాళ సమస్యలన్నీ ఒకటి తర్వాత ఒకటి తీర్చుకుంటున్నాం. ముందుకెళ్తున్నాం. ఒక రాష్ట్రం, ఒక దేశం బాగుపడ్డదా? లేదా? అని తెలుసుకునేందుకు కొన్ని గీటురాళ్లు అభివృద్ధి పనులే అన్నారు. కేవలం పది సంవత్సరాల చిన్న వయసున్న తెలంగాణ ఈ రోజు తలసరి ఆదాయంలో నెంబర్ వన్ అని గర్వంగా తెలుపుతున్నా. తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్ వన్ స్థానంలో ఉంది. మంచినీళ్ల సరఫరాలో నెంబర్ వన్‌గా ఉన్నాం. సాగునీళ్ల బాధ తీరబోతున్నది. రాబోయే రెండేళ్లలో తీరిపోతుంది. పేదలు, నిరుపేదలు, రైతాంగాన్ని వెంబడేసుకొని కొనసాగుతున్న ముందుకెళ్తున్న ఈ ప్రయాణం ఇదేవిధంగా కొనసాగితే మంచిది. వేరేవాళ్లు వస్తే డిస్టబెన్స్ వస్తుంది. వాళ్ల వైఖరి, ఆలోచన సరళి మీకు తెలుసునన్నారు. ఇక డిండి ప్రాజెక్టు పూర్తయితే దేవరకొండ నియోజకవర్గం దరిద్రం పోతదని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఎందుకంటే.. ఈ ప్రాజెక్టు పాలమూరు ఎత్తిపోతలతో లింక్ ఉంటది కాబట్టి రాబోయే కొద్ది రోజుల్లో నీళ్లు వస్తాయని సీఎం తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీందర్ నాయక్ ఉద్యమాల నుంచి వచ్చిన బిడ్డ అని కేసీఆర్ గుర్తు చేశారు. పార్టీలో చేరినప్పటి నుంచి డిండి ప్రాజెక్టు కోసం, ఇక్కడి వ్యవసాయం, నీళ్ల గురించే మాట్లాడేవారు. కాంగ్రెస్ పార్టీల నాయకులే స్టేలు తీసుకురావడంతో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ఆగింది. ఇప్పుడిప్పుడు కోర్టు చిక్కులు పోయాయి. కేంద్ర ప్రభుత్వం 10 ఏండ్ల సమయం తీసుకుని, మొన్న నేను చెడామడా తిట్టిన తర్వాత ఈ మధ్యనే దాన్ని ట్రిబ్యునల్‌కు రిఫర్ చేశారు. రాబోయే కొద్ది రోజుల్లో డిండి ప్రాజెక్టు పూర్తవుతుంది. పాలమూరు ఎత్తిపోతలకు లింక్ ఉంది కాబట్టి అది అయిపో యిందంటే.. ఐదు రిజర్వాయర్లు, ఒక బ్యారజ్ కూడా దేవరకొండలో వస్తుంది. మీ దరిద్రం పోతుందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాక ముందు పరిస్థితి ఎలా ఉండే. ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించాలని కోరుతున్నాను అని కేసీఆర్ సూచించారు. కరెంట్, మంచి నీళ్లు బాధలు పోయినయ్, సాగునీటి బాధలు తీర్చుకుంటున్నాం. అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నాం. గత ప్రభుత్వాల హయాంలో ఒక్క తండాను గ్రామపంచాయతీ చేయలేదు. మా తండాల్లో మా రాజ్యం అనే నినాదాన్ని నిజం చేసుకున్నాం. 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసుకున్నాం అని కేసీఆర్ తెలిపారు. దేవరకొండ వెనుకబడిన ప్రాంతం కాబట్టి నాకు ప్రత్యేకమైన దృష్టి ఉందని సీఎం పేర్కొన్నారు. చక్కటి ఎమ్మెల్యే ఉన్నారు. రవీందర్ నాయక్ బాధపెట్టే వ్యక్తి కాదు. చక్కటి నాయకుడు కాబట్టి డబుల్ మెజార్టీతో గెలిపించాలి. దేవరకొండ చరిత్రలో ఇదే పెద్ద మీటింగ్ అని అనుకుంటున్నాం. ఇంతకుముందు వచ్చిన కానీ ఇంత గొప్ప సమావేశం జరగలేదు. రవీందర్ కుమార్ 80 వేల మెజార్టీతో గెలిచిపోయిండు అని అర్థమవుతుంది. మళ్లీ ఎన్నికల తర్వాత వస్తాను. ఒక రోజంతా దేవరకొండలో ఉంటాను. ప్రాజెక్టులను పరిశీలిస్తాను. ఇక్కడ కొన్ని పరిశ్రమలు కూడా రావాలని కోరారు. 100 శాతం మీతో పాటు ఉంటాను. వెనుకవడ్డ ప్రాంతాల్లో పేదరికం పోవాలి. మంచి వ్యక్తిని గెలిపించుకుంటే మంచి జరుగుతుంది. మళ్లీ మన గవర్నమెంటే వస్తుంది. అందులో అనుమానం అవసరం లేదు. మీ ఆశీర్వచనంతో ఈ రాష్ట్రాన్ని బ్రహ్మాండంగా ముందుకు తీసుకుపోవాలి. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ తీసుకొచ్చే బాధ్యత నాది అని కేసీఆర్ హామీ ఇచ్చారు.

## ఖమ్మంలో బిఆర్ఎస్‌కు షాక్

### కాంగ్రెస్‌లో చేరనున్న జలగం

### రాహుల్ సమక్షంలో చేరే అవకాశం

ఖమ్మం,అక్టోబర్31 : కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు కారు దిగి చేయి అందుకొనున్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. జలగం వెంకట్రావు చేరిక కోసం కేవీపీ రామచంద్రరావు మంతనాలు జరిపారు. జలగం వెంకట్రావు 2004లో సత్తుపల్లి నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం సత్తుపల్లి సీటు ఎస్సీలకు రిజర్వ్ కావడంతో ఖమ్మం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించారు. కానీ టికెట్ దక్కకపోవడంతో ఇండి పెండెంట్ గా పోటీ చేసి 2 వేల ఓట్ల తేడా తో ఓటమి పాలయ్యారు. తర్వాత టీఆర్ఎస్‌లో చేరి కొత్తగూడెం నుంచి పోటీ చేశారు. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం నుంచి పోటీ చేసిన ఆయన ఒక్కరే విజయం సాధించారు. అయితే.. 2018లో టీఆర్ఎస్ నుంచి మళ్లీ అక్కడి నుంచే పోటీ చేయగా.. కాంగ్రెస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత వనమా గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ ఎన్నికల్లో వనమాకే టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ. దీంతో జలగం అసంతృప్తి తో ఉన్నారు. వనమా ఎన్నిక చెల్లదంటూ న్యాయపోరాటం చేస్తున్నారు. ఇప్పటికే జలగానికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇవ్వగా.. వనమా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాంగ్రెస్ పార్టీ జలగం వెంకట్రావుకు కాంగ్రెస్ కొత్తగూడెం టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొదట ఈ సీటును సీపీఐకి ఇవ్వాలని కాంగ్రెస్ భావించింది. కానీ, పొత్తులు కుదరని పక్షంలో కొత్తగూడెం నుంచి జలగం వెంకట్రావును బరిలోకి దింపాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఖమ్మంలో బలమైన బీఆర్ఎస్ నేతలంతా కాంగ్రె?స పార్టీలోచేరిపోయారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వ రరావుతో పాటు పలువు రు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో జలగం కూడా కాంగ్రెస్ లో చేరనుండటంతో ఆ పార్టీకి మరిన్నిసమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకిపెద్దగా బలం లేదు. 2014తో పాటు 2018లోనూ ఆ పార్టీకి ఒక్క సీటే లభించింది. అయితే అక్కడ ఇతర పార్టీల నుంచి చేరిన వారు పెద్ద ఎత్తున బీఆర్ ఎస్‌లో చేరిపోయేవారు. దీంతో బీఆర్ఎస్ చేరిన వారికేటికెట్లుఇస్తోంది. దీంతో పార్టీ కోసం పనిచేసినవారుఅసంతృప్తికి గురవుతున్నారు.

# కెసిఆర్ రాకతో కామారెడ్డి దశ మారనుంది

### కామారెడ్డి సభలో మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు

కామారెడ్డి,అక్టోబర్31 : ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గ మేలు కోసమే ఇక్కడి నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు.కామారెడ్డి సిఎం నియోజకవర్గం అయితే దీని రూపురేఖలే మారుతాయని అన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పట్టుబట్టి మరి సీఎంను ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ఒప్పించారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహరంగసభలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ఆగస్టు 21న సీఎం కేసీఆర్ ఒక ప్రకటన చేశారు. 114 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. వాటన్నింటిలో ఒక్క కామారెడ్డి నియోజకవర్గంపై మాత్రం ప్రజలు ప్రత్యేకమైన ఆసక్తి కనబర్చారు. ఎందుకంటే కామారెడ్డి నుంచి కేసీఆర్ బరిలో దిగనున్నట్టు తెలిపారు. కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడానికి కారణం ఎమ్మెల్యే గంప గోవర్ధన్. గంప గోవర్ధన్ కోరిక మేరకు సీఎం కామారెడ్డి నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. 'అన్నా మీ ఆశీర్వాదంతో నేను నియోజవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాను. ప్రజలకు ఎన్నో సౌకర్యాలు కల్పించాను. ఇక నాకు ఈ ఎమ్మెల్యే పదవి ముఖ్యం కాదు. నా నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందాలి. అది జరగాలంటే మీరు కామారెడ్డి నుంచి బరిలో దిగాలె' అని సీఎంను గంప గోవర్ధన్ కోరారు. సీఎం వద్దన్నా ఆయన వినిపించుకోలేదు. మళ్లీమళ్లీ వెంటపడ్డారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం అని ఒక్కసారి ముద్రపడితే ఇక కామారెడ్డి రూపు రేఖలే మారుతయన్నా అని బతిమాలారు. దాంతో సీఎం కామారెడ్డిలో పోటీ చేయాలని నిర్ణయించు కున్నారు' అని చెప్పారు. 'నవంబర్ 9న సీఎం కేసీఆర్ కామారెడ్డిలో నామినేషన్ వేయనున్నారు. కాబట్టి 9వ తేదీనాడు కామారెడ్డి మొత్తం కదిలి రావాలి. కామారెడ్డి సత్తా ఏందో ఇక్కడ పోటీ చేస్తానంటున్న రేవంత్ రెడ్డికి చూపించాలి. తెగ బలిసిన కోడి చికెన్ షాపు ముందు తొడగొట్టినట్టు.. రేవంత్ రెడ్డి కామారెడ్డిలో కేసీఆర్ మీద పోటీ చేస్త అని వస్తున్నడు. ఎవరొచ్చినా ఏం చేసినా గులాబీ జెండాను గెలిపించడం కామారెడ్డి ప్రజలకు కొత్త కాదు. అట్లాంటి కామారెడ్డికి వచ్చి నేనోదో చేస్త అని రేవంత్ రెడ్డి అంటున్నడు. నాకు కామారెడ్డి అన్నలు, తమ్ముళ్ల, అక్కాచెల్లెళ్ల మీద సంపూర్ణ నమ్మకం ఉన్నది' అని మంత్రి తెలిపారు.కామారెడ్డి: ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం అయిన తర్వాత కామారెడ్డిలో ఘననీయంగా అభివృద్ధి జరుగుతుందని, అప్పుడు ఇక్కడి భూముల ధరలు అమాంతం 20 నుంచి 30 రెట్లు పెరుగుతాయని మంత్రి కేటీఆర్ అన్నారు. కాబట్టి నియోజకవర్గంలో ఏ ఒక్కరూ గుంట భూమి ఉన్నా అమ్ముకోవద్దని సూచించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండలంలో పార్టీ శ్రేణులతో జరిగిన సభలో కార్యకర్తలు, నేతలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. సీఎం నియోజకవర్గం అయితే ఒక్క కామారెడ్డిలో మాత్రమే కాకుండా ఈ నియోజకవర్గం చుట్టుపక్కల 50 కిలోమీటర్ల దాకా భూముల విలువ పెరుగుతది. కామారెడ్డి చుట్టూ ఉన్న ఐదారు నియోజకవర్గాల దశ తిరుగుతది. కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నదే అందుకు. ఈ ప్రాంతం అభివృద్ధి కొరకు. అంతేగాని ఆయనకు మరో ఉద్దేశం లేదు. కానీ, కేసీఆర్ కామారెడ్డికి వస్తే భూములు గుంజుకుంటడని ఒకడంటున్నడు. వాడు దివానా గాడా..? మంచోడా..? అర్థం కావడం లేదు. కేసీఆర్ భూములు గుంజుకుంటడా..? ప్రజల భూములు గుంజుకోవాల్సిన ఖర్మ ఆయనకేం పట్టింది..? దోమకొండ మండలం పోసాన్‌పల్లిలో మా నాయనమ్మ వాళ్లకు ఆనాడే 100ల ఎకరాల భూమి ఉండె. ఆయన భూములు ఎందుకు గుంజుకుంటడు..? ఆ మాట అనేటోనికి ఏమన్నా బుద్ధి ఉన్నదా..? నేను ఒక్కటే మాట చెప్తున్నా. కేసీఆర్ ఇక్కడికి వస్తే మీకు ఏ అభివృద్ధి పని కావాలన్నా వేగంగా జరుగుతది. సీఎం చేత మీ పనులు చేయించే బాధ్యత నేను, గంప గోవర్ధన్ అన్న తీసుకుంటం' అని హామీ ఇచ్చారు. 'గజ్వేల్‌లో కేసీఆర్ గత రెండు పర్యాయాల నుంచి ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా పని చేస్తున్నరు. ఆ ఏరియా ఇప్పుడు బాగా అభివృద్ధి చెందింది.

# కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు..!

దేశ రాజకీయాల లోతుగా గమనిస్తే... మనకు పైకి కనపడే అవినీతి కుంభకోణాల వెనుక అనేక రాజకీయ పన్నాగాలు ఉన్నాయన్న సందేహం కలుగుతోంది. ఎందుకంటే ఇప్పటి వరకు ఏ ఒక్క కేసులోనూ అవినీతి బట్టబయలు కాలేదు. అవినీతి కేసులోనే జగన్ బెయిల్‌పై ఉంటూ ఎపి సిఎంగా ఉన్నారు. ఇప్పుడు చంద్రబాబును అవినీతి కేసులో జైలులో వేశారు. అవినీతిని ఎవరూ సమర్థించడం లేదు. అలాగే రాజకీయ అవినీతే దేశంలో వేళ్లూనుకుంది. తెలంగాణలో కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడుతున్న బిజెపి వారు ఒక్క ఆధారం కూడా చూపడంలేదు. అలాగే కేసు పెట్టడంలేదు. ఎన్నికల్లో లబ్ధికోసం మాట్లాడుతున్నారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ విషయంలో మాత్రం దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే సిబిఐ విచారణకు హాజరయ్యా రు. తాజాగా ఇడి నోటీసులు ఇచ్చింది. కవిత విషయంలో కొండంత రాగం తీసి..అన్నట్లుగా తయారయ్యింది. ఇలా కేసులన్నీ వేధింపుల కోసమేనా..ఏమైనా తేల్చేది ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఎన్నికల ముందు అవినీతి గురించి మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం లేదా నేతలు..అవినీతి కేసులను నిగ్గదీయాలి. నిజాలు రాబట్టాలి. దర్యాప్తు సంస్థలను పటిష్టం చేసి వాటి పనితీరును మెరుగు పర్చాలి. ఏ ఒక్క కేసులో అయినా నిజాలు రాబట్టగలిగి..ఏ ఒక్క రాజకీయ నేత అవినీతిని అయినా పట్టుకోగలిగితే ప్రజలు హర్షిస్తారు.

కానీ రాజకీయాల కోసం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారన్న రాజకీయ పార్టీల ఆరోపణలు ప్రజల్లో నాటుకుపోకుండా చూసుకోవాలి. యూపీఏ సర్కార్‌ను అట్టుడికించిన 2జి స్పెక్ట్రమ్ కుంభకోణంలో రూ. 1.76 లక్షల కోట్ల అవినీతి జరిగిందని అప్పట్లో ప్రచారం చేశారు. కాగ్ దీనిపై నివేదిక ఇచ్చింది. చివరకు అసలు కుంభకోణమే లేదని, ప్రభుత్వానికి నష్టం సంభవించలేదని సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిబిఐ నిర్వహించిన దర్యాప్తు తేల్చి చెప్పింది. ఇలా చేయడం దేశాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప మరోటి కాదు. మోదీ సారథ్యంలోని బీజేపీ అవినీతిని ఒక ప్రచరా అంశంగా మార్చి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కుట్రలు చేస్తోందని రాజకీయ పార్టీలు బహిరగంగ విమర్శలు చేస్తున్నారు. ఒక అవినీతి గురించి న్యాయస్థానాలు తేల్చే లోపు వ్యక్తులకు, వ్యవస్థలకు తీరని నష్టం జరుగుతుందన్నది కూడా గమనించాలి. రాజకీయ లబ్ది చేకూరాక అవినీతి తెర మరుగున పడుతుందన్న వాదనలు ఉన్నాయి. తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు అంటూ డ్రామాలకు తెరలేపారు. కవిత లిక్కర్ కుంభకోణం అంటూ ప్రచారం చేశారు. ఇదంతా ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నాలు తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందులో దమ్ము ఉంటే దర్యాప్తు సంస్థలు ఎందుకు నిజాలు వెలికి తీయడం లేదన్నది గమనించాలి. రాజకీయ నాయకుల అవినీతిని దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలు నిష్పక్షపాతంగా శోధించి, విచారించిన సందర్భాలు లేవు. అనేక కేసులను పరిశీలిస్తే దేశంలో ఇప్పటి వరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎలా పని చేస్తున్నాయో చెప్పవచ్చు. యూపీఏ ప్రభుత్వాల హయాంలో అవినీతి కుంభకోణాలపై ఆరోపణలు గుప్పించి 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వం గతంలో కంటే ఎక్కువగా దర్యాప్తు ఏజెన్సీలను ఉపయోగించుకుంటోంది. సిబిఐ,ఇడిలు చురుకుగా పనిచేస్తున్నాయి. కానీ ఒక్కటంటే ఒక్క కేసులో కూడా రాజకీయ నేతలకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. ప్రాంతీయ పార్టీలను అణచివేసేందుకు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలున్నాయి. కేంద్రం అనుసరించిన వ్యూహాన్ని ఇప్పుడు ఎపిలోనూ కొనసాగిస్తున్నారని, దీనివెనక బిజెపి హస్తం ఉందని ప్రచారం సాగుతోంది. చంద్రబాబు అరెస్ట్ వెనక ఇలాంటి మతలబు ఉందని టిడిపి విమర్శిస్తోంది. నిజానికి సిఎం జగన్ కూడా వివిధ కేసుల్లో బెయిల్‌పై ఉన్నారు. 2019 ఎన్నికల ముందు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఎన్డీఏ నుంచి

తప్పుకోవడంతో జగన్ నేతృత్వంలోని వైసీపీని గెలిపించడంలో బీజేపీ కీలక పాత్ర పోషించిందన్న విమర్శలు ఉన్నాయి. ఆ తరువాత వైసీపీతో అవగాహన ఏర్పర్చుకుని జగన్‌ను కాపాడుతూ వస్తోందన్నది బహిరంగ రహస్యం. గత నాలుగున్నర ఏళ్ల నుంచీ అదే సిబిఐ వివేకానంద రెడ్డి హత్యకేసులో ఏం సాధించిందో చూస్తూనే ఉన్నాం. ఇవన్నీ రానున్న సార్వత్రక ఎన్నికలకు ముందు ప్రాంతీయ పార్టీలను బలహీనం చేయడమో, లేక తమ భావి ప్రణాళికలకు అనుగుణంగా దాసోహం చేసుకోవడమో లక్ష్యంగా మోదీ, షాలు పన్నిన వ్యూహరచనలో భాగమన్న విమర్శలను కొట్టిపారేయలేం. భవిష్యత్తులో ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలు అనేవే ఉండరాదన్న ఆక్రోశం మోడీలో ఉందని మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ లాంటివారు చేస్తున్న ఆరోపణలు ఆలోచించేవిగా ఉన్నాయి. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతీయ పార్టీలను దేశ చిత్రపటం నుంచి నిర్మూలిస్తామని గతంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా చేసిన ప్రకటన ఆషామాషీగా చేసిందనడానికి లేదు. 2024 సార్వత్రక ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం కేంద్రంలో అధికార స్థాపనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిసినందువల్లే ఆ పార్టీలను నిర్మూలిం చేందుకు, అదుపులో పెట్టుకునేందుకు బీజేపీ పన్నాగాలు పన్నుతుందని ఇండియా కూటమి ఆరోపిస్తూనే ఉంది. రాజకీయాల కోసం ఎప్పటికప్పుడు బిజెపి వ్యూహాలను అమలు చేస్తోంది. బిఆర్ఎస్‌తో పంచాయితీ పెట్టుకున్నట్లుగానే కనిపిస్తున్నా..ఇప్పుడు లోపాయకారిగా అవగాహనతో ముందుకు సాగుతూ కాంగ్రెస్‌ను దెబ్బతీసే యత్నాల్లో ఉంది. ప్రాంతీయ పార్టీలను దెబ్బతీయాలంటే విభజించి పాలించు వ్యూహాన్ని అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఎల్లవేళలా మోడీ, షాలే అధికారంలో ఉంటారనుకోవ డానికి లేదు. మహామహులు సైతం మట్టి కారిచారు. ఈ నిజాన్ని గమనించకపోతే వారు కూడా ఇలాంటి కేసులను భవిష్యత్‌లో ఎదుర్కోక తప్పదు.


# కవితాలోకాన కల్పవల్లి.. దేవులపల్లి

## నవంబర్1... కృష్ణశాస్త్రి జన్మదినం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ఆయన కవిత్వంలో భావుకత్వం వెల్లివిరుస్తుంది.. ఆయన రాసే గీతాల్లో లాలిత్యం పాఠకులను తన్మయత్వంలో మునిగితేలేలా చేస్తుంది. తెలుగు కవిత్వ లోకాన ఆయన ఓ ప్రముఖ అధ్యాయం. తెలుగు సినిమా రంగాన ఆయన పాటలు జగద్విఖ్యాతం. ఆంధ్రా షెల్లీగా ప్రఖ్యాతి గాంచి "కృష్ణపక్షం" వంటి గొప్ప రచనను తెలుగు పాఠకులకు అందించిన ఆ మేటి సాహితీ దురంధరుడే "దేవులపల్లి కృష్ణశాస్త్రి". దేవులపల్లి కృష్ణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం దగ్గరలోని రామచంద్రపాలెం గ్రామంలో తమ్మన్నశాస్త్రి, సీతమ్మ దంపతులకు నవంబరు 1, 1897 తేదీన జన్మించారు. అతని విద్యాభ్యాసమంతా పిఠాపురం పాఠశాలలో సాగింది. పాఠశాల రోజుల్లోనే కూచి నరసింహం, రఘుపతి వెంకటరత్నం వంటి రచయితల వద్ద ఆంగ్ల సాహిత్యాన్ని ఔపోసన పట్టాడు కృష్ణశాస్త్రి. 1918లో విజయ నగరం వెళ్లి డిగ్రీ చేస్తున్న రోజుల్లోనే ఆయనకు కవిత్వం రాయడం పట్ల మమకారం ఏర్పడింది. డిగ్రీ పూర్తి చేసి పెద్దాపురంలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరాక ఆయన పూర్తిస్థాయిలో రచనా వ్యాసంగాన్ని మొదలు పెట్టారు.



బ్రహ్మసమాజం లోను, నవ్య సాహితీసమితి లోను సభ్యునిగా, భావ కవిత్వోద్యమ ప్రవర్తకునిగా దేశమంతటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో ఎందరో కవులతోను, పండితులతోను పరిచయాలు కలిగాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సంబంధం ఏర్పరచుకొని హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొన్నందున బంధువులు అతనిని వెలివేశారు. అయినా వెనుకాడని కృష్ణశాస్త్రి వేశ్యావివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు నిర్వహించారు. 1922లో కృష్ణశాస్త్రి సతీమణి అర్ధాంతరంగా మరణించడంతో కొన్నాళ్లు అదే బాధలో గడిపారు ఆయన. అదే బాధలో అనేక విషాద కవితలు రాశారు. ఊహా ప్రేయసి, ఆత్మాశ్రయత్వం, ప్రవాసము, ఊర్వశి వంటి ఖండకావ్యాలు అలా పుట్టినవే. 1929లో రవీంద్ర నాథ్ టాగుర్‌తో ఏర్పడిన పరిచయం కృష్ణశాస్త్రి జీవితాన్ని మరో మలుపు తిప్పింది. మరిన్ని కవితా రచనలను చేసేలా ప్రేరేపించింది. లాలిత్యం, సారళ్యం, ప్రకృతి సౌందర్యం – కృష్ణశాస్త్రి పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షర రూపమిచ్చి భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విరహ గీతాల్ని రాసిన కవి. చందమామ లోని చల్లదనాన్ని, మందార పువ్వులోని మకరందాన్ని, గుండెలోని ఆర్ద్రతని రంగరించి రాస్తే అది కృష్ణశాస్త్రి పాటవుతుంది. పట్టు పరికిణిలో ఒదిగిన సింగారం కృష్ణశాస్త్రి పాట. ఆయన తెలుగు పదం అమ్మమ్మ చేతిలో నేతి నైవేద్యం. వర్షం వచ్చేముందు వీచే చల్లనిగాలి తెమ్మెర తనువును తాకితే ఎంత పులకరిస్తామో, కృష్ణశాస్త్రి కవిత వింటుంటే అదే పులకరింత వీనుల విందుగా వస్తుంది. భావ కవిత్వానికి సినిమా పాటల ద్వారా ఒక శాశ్వత స్థానాన్ని ఏర్పాటు చేసి, దిశానిర్దేశం చేసిన అతి కొద్ది మంది కవులలో కృష్ణశాస్త్రి ముందుంటారు.

తెలుగు సినిమాల్లో జనని జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి.. అని భరతమాతను కీర్తించినా, జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ దివ్య ధాత్రి.. అంటూ దేశభక్తిని చాటినా.. ఆకులో ఆకునై , పువ్వులో పువ్వునై , నునులేత రెమ్మనై, సెలయేటిలో పాటనై, తెరచాటు తేటినై , నీలంపు నిగ్గునై... అని మగువ ఆర్ద్రతకు పెద్దపీట వేసినా అది కృష్ణశాస్త్రికే చెల్లింది. భావ కవిగా, 'ఆంధ్రా షెల్లీ 'గా ప్రసిద్ధులైన దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి... 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో 'మల్లీశ్వరి (1951)'తో చిత్రరంగంలో అడుగుపెట్టి, సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించి, మల్లీశ్వరితో ప్రారంభించి కృష్ణశాస్త్రి ఎన్నో చక్కని సినిమా పాటలు అందించారు. అవి సామాన్యులనూ, పండితులనూ కూడా మెప్పించే సాహితీ పుష్పాలు. తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించాడు. 1957లో ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయాలు, నాటికలు, ప్రసంగాలు అందించారు.

పిలచిన బిగువటరా,
మనసున మల్లెల మాలలు,
ఆకాశ వీధిలో హాయిగా , ఔనా..
నిజమేనా? సడి సేయకో గాలి
ప్రతి రాత్రి వసంత రాత్రి,
రానిక నీకోసం, ఆకులో ఆకునై,
ఆరనీకుమా ఈ దీపం, గోరింట పూచింది, పగలైతే దొరవేరా,
గట్టుకాడ ఎవరో, కుశలమా.. నీకు కుశలమేనా, చుక్కలతో చెప్పాలని,
అడుగడుగున గుడి ఉంది,
రావమ్మా మహాలక్ష్మి, ఎవరు నేర్పేరమ్మ
ఈ కొమ్మకు, ఈనాటి బంధం ఏనాటిదో,
వేళ చూస్తే.. సందె వేళ, చీకటి వెలుగుల కౌగిటిలో, పాడనా తెనుగు పాట,
ఇది మల్లెల వేళయనీ, మావి చిగురు తినగానే, లాంటి పాటలు సినీ సాహిత్యంలో అజరామరాలు. 1975లో–ఆంధ్ర విశ్వవిద్యాలయం – కళాప్రపూర్ణ, 1978లో సాహిత్య అకాడమీ అవార్డు, 1976లో పద్మ భూషణ్ దేవులపల్లి ని వరించాయి. 1964 లో తిరుపతిలో అన్నమయ్య జయంతి ఉత్సవంలో కృష్ణశాస్త్రి పాల్గొన్నారు. ఆయన వెంట బాలాంత్రపు రజనీ కాంతరావు కూడా వెళ్ళారు. ఉపన్యాసం చదివేందుకు ఉద్యుక్తుడైన కృష్ణశాస్త్రి గొంతు బొంగురు పోయింది. దాంతో తన ఉపన్యాసాన్ని రజనీకాంతరావు చేత చదివించారు. వైద్య పరీక్షల్లో అది గొంతు క్యాన్సర్ అని నిర్ధారణ అయింది. మద్రాసులో కృష్ణశాస్త్రి స్వరపేటికను తొలగించారు. స్వరపేటిక తొలగించిన తరువాత కృష్ణశాస్త్రి దాదాపు పదహారేళ్లు బ్రతికినా, మూగవోయిన కంఠంతోనే అనేక సినిమాలకు పాటలు, ఆకాశవాణికి లలిత గీతాలు రాశారు. 1980 ఫిబ్రవరి 24న కృష్ణశాస్త్రి మరణించారు. తెలుగు దేశపు నిలువుటద్దం బద్దలైంది. షెల్లీ మళ్లీ మరణించాడు' అంటూ కృష్ణశాస్త్రి చనిపోయిన రోజున శ్రీశ్రీ రోదించాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ స్పందిస్తూ 'ఒక్క షెల్లీ యే కాదు, కీట్స్, వర్డ్స్‌వర్త్ వంటి మహాశయుల సంయుక్త స్వరూపం కృష్ణశాస్త్రి' అన్నారు.

# ప్రాంతీయ పార్టీలపై పంజా

## ప్రాంతీయ పార్టీలపై పంజా

## అంతం చేసే క్రమంలో వ్యూహాలు

### బిజెపి తీరుతో పెరుగుతున్న అసంతృప్తి



న్యూఢిల్లీ,అక్టోబర్31 : బిజెపి అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాల కారణంగా దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు ఎదురుతిరిగే పరిస్థితి వస్తోంది. ప్రాంతీయ పార్టీలను అణచివేసే వ్యూహాలకు బిజెపి బాగా పదను పెడుతోంది. బెదిరింపులతో లొంగదీసుకోవడం..లేదా కేసులతో వేధించడం చేస్తోంది. తాజాగా ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ విషయంలో దీనిని గమనించవచ్చు. ఎన్ని కేసులు మోపినా పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీని, ఢిల్లీలో ఆప్‌ను తుదముట్టించడం సాధ్యం కాదని తేలింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిషా తో పాటు అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి ప్రతిబంధకంగా మారాయి. 2014లో జాతీయ స్థాయిలో మోదీ ప్రభంజనం వీచినప్పటికీ ప్రాంతీయ పార్టీలు ఆ ప్రభంజనాన్ని తట్టుకున్నాయి. రాజకీయ పోరాటంలో ప్రజల మధ్యకు వెళ్లి, తమ నిర్ణయాలు, పాలన ఆధారంగా ప్రజల తీర్పును కోరాల్సిన పార్టీలు కుత్సిత మార్గాల ద్వారా ఒకదాన్నొకటి హరించుకునే ప్రయత్నం చేస్తే తమను ఏదో ఒకరోజు తిమింగలమే కబళించే పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు నడ్డా అన్న మాటలు అక్షరాలా రుజువవుతాయి. ఇవాళ బీజేపీ తనకు అండగా ఉన్నదని భావిస్తే అది రేపు 'ధృతరాష్ట్ర కౌగిలి'గా మారక తప్పదు. రానున్న రోజులు దేశంలోని బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీలకు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలకు పరీక్షా సమయమే. ఈ ప్రతికూల పరిస్థితిని అధిగమించేందుకు మరో కొద్ది నెలలు అవి ధైర్యంగా, సాహసంతో పోరాడక తప్పదు. ఈ పోరాటంలో తెలుగుదేశం పార్టీ అయినా, మరో పార్టీ అయినా ఒంటరి కాదు. మోదీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఢిల్లీ, బిహార్‌లలో బీజేపీ పరాజయం చెందింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో బీజేపీకి వచ్చిన ఓట్లు అసెంబ్లీ ఎన్నికల్లో 5 శాతం మేరకు తగ్గిపోయాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలిచినప్పటికీ ఆ తర్వాత జార్ఖండ్, మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం స్పష్టంగా కనపడింది. బిహార్‌లో తొలుత రాష్ట్రీయ జనతాదళ్ కథ ముగిస్తే లాలూ ప్రసాద్ యాదవ్ తర్వాత ఆ పార్టీ అంతం అవుతుందని భావించారు. కానీ ఆయన తనయుడు ఇప్పుడు ముందుకు వచ్చారు. జనతాదళ్ (యు)తో పొత్తు ఏర్పర్చుకుని నితీశ్ కుమార్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్‌లో మాయావతిపై ఉన్న కేసుల ఆధారంగా ఆ పార్టీని నిర్వీర్యపరిచింది. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్‌పి గత ఎన్నికల్లో కంటే 9.5 శాతం ఓట్లను కోల్పోయింది. బిఎస్‌పి మూలంగానే బీజేపీ, ఎస్‌పి కంటే 47 సీట్లు అధికంగా గెలిచేందుకు కారణమైంది. మహారాష్ట్రలో తొలుత ఎన్‌సిపిని చీల్చే ప్రయత్నం చేసిన బీజేపీ విఫలమైంది. తర్వాత శివసేనపై దృష్టి కేంద్రీకరించి, ఎన్‌సిపిని చీల్చడంలో సఫలమయింది. ఇందుకు ఈడీ, సిబిఐలు దోహదం చేశాయనడంలో సందేహం లేదు. ఎన్‌సిపి నేతల్లో అజిత్ పవార్, ప్రఫుల్ పటేల్‌తో సహా అనేకమందిపై ఈడీ ఉచ్చు బిగించినందుకే వారు బీజేపీతో చేతులు కలిపారు. సంజయ్ రౌత్‌తో సహా ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన అనేక మందిపై ఆర్థిక నేరాలు దాఖలయ్యాయి. కర్ణాటకలో కూడా 2018లో జనతాదళ్ (ఎస్) నేతలపై ఆదాయ పన్ను కేసులు దాఖలు చేసి ఆ పార్టీని బలహీనపరిచే చర్యలు చేపట్టింది. అయితే ప్రాంతీయ పార్టీలను నిర్మూలించడం బీజేపీకి సాధ్యం కాదని తరవాత తరవాత తేలుతూనే ఉంది. బిహార్‌లో నితీశ్ కుమార్ బిజెపి ప్రయత్నాలకు తన మహాకూటమి ద్వారా గండి కొట్టారు. మహారాష్ట్రలో ఎన్ని చేసినా ఎన్‌సిపి, శివసేన, కాంగ్రెస్‌ను పూర్తిగా దెబ్బతీయడం బీజేపీకి సాధ్యం కాకపోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి తెరమరుగు అయినా అఖిలేశ్ యాదవ్ బలపడుతూ వస్తున్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని అణచివేయాలని ఎంత ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదు. ఎన్డీఏతో కలిసి ఉంటే అకాలీదళ్, శివసేన మాదిరి సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం ఆయా పార్టీల్లో కనపడుతోంది.

బీజేపీ కౌగిలి భరించలేని అన్నాడిఎంకే చివరిగా ఎన్డీఏ కూటమి నుంచి తప్పుకున్నట్లు ప్రకటిస్తే కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకోవడంతో బీజేపీ పట్ల తమిళనాడులో ఎంత వ్యతిరేకత ఉన్నదో స్పష్టమవుతోంది.

# అభివృద్ధికి ఆమడ దూరంలో చొప్పదండి

బొడిగే శోభను కాదని, అప్పటి పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ చలువతో సుంకే రవి శంకర్ శాసన సభ్యునిగా పోటీ చేసి, ఎన్నికయ్యారు. మేడిపల్లి సత్యం కాంగ్రెస్ అభ్యర్థిగా, బొడిగే శోభ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. మళ్ళీ ఆ ముగ్గురే ఈసారి కూడా రంగంలో ఉన్నారు. ప్రభుత్వం చేసే సాధారణ అభివృద్ధి తప్ప ఈ ప్రాంతంలో ఈ పదేళ్ళలో జరిగిన అభివృద్ధిని గురించి చెప్పుకోవడానికి ప్రత్యేకంగా ఏమి లేదంటే ఆశ్చర్య పోనక్కరలేదు. కాళేశ్వరంతో కొన్ని గ్రామాలకు సాగునీరు, మిషన్ భగీరథ తో తాగు నీరు లభించింది. యువకులను ఆకర్షించే ఉద్యోగ కల్పనలో ఈ నియోజక వర్గం పూర్తిగా వెనుక బడిపోయింది. కాంగ్రెస్ హయాంలో కొండగట్టు వద్ద ఏర్పాటు చేసిన జే ఎన్ టి యు ఇంజనీరింగ్ కళాశాల తప్ప మరోటి లేదు. గత సంవత్సరం కొండగట్టు పుణ్య క్షేత్రానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వంద కోట్లతో యాదాద్రి లా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు ప్రకటించారు. పనులు ఇంకా కాగితలలోనే ఉన్నాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడానికి ఏవో ప్రణాళికలు చేశారు. ఆంజయనేయ విగ్రహం, రామకోటి పూజలు అటూ ఆర్భాటం చేశారు కానీ జరిగినది ఏమీలేదు. ఇక్కడి ప్రజలకు మాత్రం ఏమాత్రం లాభం చేకూరలేదని ప్రజలు భావిస్తున్నారు. నియోజక వర్గంలోని ప్రధాన కూడలి కేంద్రాలయిన గంగాధర, చొప్పదండి లలో కూడా చెప్పుకో దగ్గ అభివృద్ధి జరగలేదని ప్రజలు అనుకొంటున్నారు. పూర్తి గ్రామీణ ప్రాంతం అయిన ఈ నియోజక వర్గంలో రాజకీయ చైతన్యం మాత్రం ఎక్కువే. వామపక్ష రాజకీయాల ప్రభావం ఉన్న గ్రామాలు ఉన్నాయి. అనుకున్న స్థాయిలో పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు కానీ, దళిత బంధు పథకం కానీ లభించలేదనే విమర్శలు ఉన్నాయి. సాధారణ నియోజక వర్గం లా గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం కొంత వరకు జరిగినా, విద్యా, వైద్య సదుపాయాల కొరకు ఈ ప్రాంత ప్రజలు ఇంకా కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల లపై ఆధారపడే దుస్థితే ఉంది.

## అందరూ ఇతర ప్రాంతాల నుండి దిగుమతి అవుతున్నారు

ఈ నియోజక వర్గంలో పనిచేసే అధికారులలో దాదాపు 90 శాతం మంది అధికారులు ఇతర పట్టణాల నుండి ప్రతి రోజు వస్తుంటారు. ఉపాధ్యాయులు కూడా అంతే. 40 ఏళ్లుగా పంచాయతీ సమితి కేంద్రాలుగా ఉన్న మల్యాల, గంగధార, ఆ తరువాత తాలూకా, మండల కేంద్రాలుగా మారినా, ఇప్పటికీ అదే పాత కాలం నాటి పరిస్థితులు మాత్రం ఏమి మారలేదు. అక్కడక్కడా నాబార్డ్ సహాయంతో, ప్రాథమిక పరపతి సహకార సంఘాల గోదాముల నిర్మాణాలు మాత్రం కనబడతాయి. రాజకీయంగా బలమైన నాయకులు ఎలకపోవడం, ఉన్న శాసన సభ్యులు అధికార పార్టీ అధినేతల కనుసన్నల్లోనే ఉండాల్సి రావడంతో, ప్రత్యేకంగా ఈ నియోజక వర్గంలో అభివృద్ధి అంటూ ఏమి జరగలేదనే చప్పవచ్చు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు మేడపల్లి సత్యం, బిజెపి నాయకురాలు బొడిగే శోభ కానీ, సుద్దాల దేవయ్య కానీ స్థానికంగా ఉండక పోవడం వలన వారు చేసే కార్యక్రమాలు కూడా అంతంత మాత్రమే. పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యే నాయకుల సంఖ్య, వరాలస నాయకుల సంఖ్య ఎక్కువ కావడంతో, స్థానికంగా ఉండే సర్పంచ్ లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ లు, పరపతి సహకార సంఘ అధ్యక్షుల కనుసన్నల్లోనే ఇక్కడి రాజకీయం నడుస్తుంది. వీరిస్తాయి గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకే పరిమితం కావడం తో వీరి దృష్టి అంతా వీరి గ్రామాల వరకే పరిమితం కావడం తో నియోజక వర్గం అంతా ఒకే రీతిన కనబడుతుంది. మళ్ళీ 2026 జరిగే నియోజక వర్గాల పునర్విభజన వరకు ఈ ప్రాంతం దశ, దిశలో మార్పు రాకపోవచ్చని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## సహజ వనరుల వినాశనాని ఆపలేని నాయకులు

శాసన సభ్యుడు ఎవరైనా, ఈ ప్రాంతంలో ఉన్న సహజ వనరుల దోపిడిని మాత్రం ఆపద్యంలో విఫలం అవుతున్నారు. గ్రానేట్, ఇసుక ఈ నియోజకవర్గంలో లభించే ఖనిజ వనరులు. వీటి దోపిడి మాత్రం నిరాఘాటంగా జరుగుతున్నా, ఆపడానికి ఏ నాయకుడు ప్రయత్నించడం లేదనే విమర్శలు ఉన్నాయి. పలు మండళాల్లోని ప్రజలు ఎన్ని సార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పుకొన్నా, పరిస్థితిలో మార్పులేదని స్థానికపర్జలు విమర్శిస్తున్నారు. అధికారంలో ఉన్న భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థి సుంకె రవిశంకర్ పై గత ఎన్నికల్లో ఓడిపోయిన సానుభూతితో గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం ప్రయత్నిస్తుండగా, గతంలో తాను శాసన సభయరాలిగా ఉన్నపుడు చేసిన అభివృద్ధఏ తప్ప మరేమీ లేదని ప్రచారం చేసుకొని గెలవాలని భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బొడిగే శోభ తన ప్రయత్నాలు తాను చేసుకొంటుంది. గతంలో తనతో విభేదించిన అగ్రవర్ణ నాయకులకు ప్రత్యామ్నాయంగా మరొకరిని చుకోవడంలో బిజెపి నాయకురాలు నిమగ్నం అయింది.

కాంగ్రెస్ లో కానీ, భారతీయ రాష్ట్ర సమితిలో కానీ మండల స్థాయి నాయకులే చక్రం తిప్పుతున్నారు. వారి వారి గ్రామాలలో, మండలాలలో తమ పరాభవం మేరకు తమకూ దక్కే అన్నీ రకాల లాభాలను దృష్టిలో ఉంచుకొనే ఈ నాయకులు ఎన్నికల్లో తమ మద్దతు ప్రకటిస్తారని, అదీ కూడా ఎన్నికలకు రెండు వారాల ముందు నుండే తమ అసలు రంగు బయట పెడతారని ప్రజలు చెప్పుకొంటున్నారు. ఇప్పటి కి ఇప్పుడు ఎన్ని సభలు ఎత్తినా, ఎంత మంది ఏ పార్టీలో చేరినా అంతా దీపావళి పండగ తారువాటేనని, ఇప్పుడు జరిగేదంతా, ప్రచారానికి, ఆనాటి పబ్బం గడుపుకోవటానికి కింది స్థాయి కార్యకర్తలు చేసే హాదావీడి మాత్రమే అని ప్రజలు చెప్పుకొంటున్నారు.

# దుబాయ్‌లో ఉద్యోగం వదలి వ్యవసాయం చేస్తూ

## సిఎం కృషికి ఇంతకంటే నిదర్శనం ఏమిటి?

సిరిసిల్ల, అక్టోబర్31 : సిరిసిల్ల నియోజకవర్గం చిప్పలపల్లికి చెందిన వీరవేని శ్రీకాంత్‌కు పదెకరాల భూమి ఉన్నది. ఎన్ని బోర్లు వేసినా ఫలితం శూన్యం. మరోవైపు కరెంట్ కోతలు, కరువు కోరలు వెరసి గల్ఫ్‌కు రెక్కలు కట్టాయి. నూనుగు మీసాల ప్రాయంలోనే బతుకు దెరువు లెంకుకొంటూ చిప్పలపల్లి టు దుబాయ్‌కి ఖండాలు దాటాడు శ్రీకాంత్.ఎడారి దేశంలో 2005 నుంచి 2011 వరకు డ్రైవింగ్‌లో కుదిరాడు. ఆరేండ్లకు తిరిగి ఊరొచ్చినా సాగు అనుకూలత కానరాక వచ్చిన తొవ్వలోనే తిరిగి వెళ్లాడు. మరో ఐదేండ్లు అక్కడే డ్రైవర్‌గా చేశాడు. మామూ లుగా అయితే విదే శాలకు వెళ్లిన వాళ్లెవరైనా నాలుగు రాళ్లు పోగే సుకొని ఇల్లు చేరుతారు. పాపం శ్రీకాంత్ పరి స్థితి అందుకు భిన్నంగా ఉంది. పైసాపైసా కూడబెట్టిన రెకల కష్టం రూ.18 లక్షలు అకడ ఆర్థిక లావాదేవీల్లో మోసపోయి కోల్పోయాడు. అతడు 2016లో తిరిగి మాతృభూమికి వచ్చేసరికి తెలంగాణలో పరాయి పాలన అంతమైంది. సీఎం కేసీఆర్ సర్కారు ఎవుసానికి పెద్ద ఎత్తున మద్దతుగా నిలుస్తున్న తొలి రోజులు కావడం, గల్ఫ్‌లో ఉన్నప్పుడే పండ్ల తోటల పెంపకం గురించి దోస్తులతో చర్చించడం, ముఖ్యంగా డ్రాగన్ ఫ్రూట్ సాగు ఆసక్తి రేపడం శ్రీకాంత్ జీవితాన్ని మలుపు తిప్పింది. చిప్పలపల్లికి ఉత్తచేతులతో చేరిన కొద్దికాలానికే కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు, ఉచిత విద్యుత్ వంటి రైతాంగ పథకాలు భవిష్యత్తుపై ఆశలు పెంచాయి. ఉపాధి జీవి తాన్ని కొత్తగా జీరో నుంచి మొదలుపెట్టాడు. రైతుబంధు సొమ్మును ఒడు పుగా కాపాడుకొని సేద్యానికి పెట్టుబడిగా వినియోగించుకుని అద్భుతమైన పథకానికి సార్థకత చేకూర్చాడు. మరోవైపు మల్లన్నసాగర్ నీటితో చుట్టుముట్టు చెరువులు, కుంటలను నడినెత్తి ఎండల్లోనూ నింపడంతో భూగర్భజలాలు ఊపిరి అందుకున్నాయి. ఊహించని రీతిలో పడావు పడిన బోరు బావిలో నీరు ఉబికి రావడంతో యువ రైతు కుటుంబం ఆనందంతో ఉబ్బి తబ్బిబయ్యింది.

## గంభీరావుపేట అంగడిలో డ్రాగన్ ఫ్రూట్ విక్రయిస్తున్న రైతు శ్రీకాంత్ తండ్రి బాలయ్య

ఈ క్రమంలో దుబాయిలో బీజం పడిన డ్రాగన్ ఫ్రూట్‌ను అర బిగడు (అర ఎకరం) పరిమిత విస్తీర్ణంలో గత ఫిబ్రవరిలో పంట వేశారు తండ్రీకొడుకులు బాలయ్య, శ్రీకాంత్. ఏపీ నుంచి 3 వేల తైవాన్ పింక్ రకం తెచ్చి నాటి పంటసాగులో జాగ్రత్తలు తీసుకున్నారు. పకడ్బందీ డ్రిప్ సిస్టం ఏర్పాటు చేశారు. ఇప్పుడిప్పుడే డ్రాగన్ ఫ్రూట్ పంట చేతికొస్తున్నది. ఒక్కసారి పెట్టుబడి రూ.4 లక్షలు పెడితే ఇప్పుడు రూ. వేలల్లో ఆదాయం షురువైంది. మరోవైపు ఎకరం బావులో 'తెలంగాణ యాపిల్'గా పిలుచుకునే గంగరేనిపండు తోట ఎదుగు దశలో ఉన్నది. సిరిసిల్ల నియోజకవర్గంలోని అంగళ్లలో తండ్రీ కొడుకులు బాలయ్య, శ్రీకాంత్‌లు డ్రాగన్ ఫ్రూట్‌ను అమ్ముతుండడం తోటి రైతులను విశేషంగా ఆకర్షిస్తున్నది. ఊరి రైతులు, ఇరుగు పొరుగు గ్రామాల కర్షకులు పంట సంగతులను శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు వ్యవసాయరంగానికి వెన్నెముకగా నిలుస్తుందనడానికి శ్రీకాంత్ సూపర్ విజయం ఒక నిదర్శనమని సిరిసిల్ల ప్రాంత రైతు నాయకుడు గాడిచెర్ల దేవయ్య అన్నారు. తండ్రీకొడుకుల సేద్యానికి రైతుబంధు, ఉచిత కరెంటు, భూగర్భ జలాలు వంటి బీఆర్ఎస్ సరారు ప్రయత్నాలు ఊతమయ్యాయని పేర్కొన్నారు.

# బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకొండి : సీపీ



హన్మకొండ అక్టోబర్ 31 (ప్రజామంటలు): జిల్లాలో తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు చేసుకోవాలసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రవైయిటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం,పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేసుతున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదాలట్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను నవంబర్ 6వ తేదీలోపు సంబంధిత జోన్లకు చెందిన డీసీపీ స్థాయి అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు.

# మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 39వ వర్ధంతి

## నిర్వహించిన హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు



హుస్నాబాద్ 31 అక్టోబర్ (ప్రజామంటలు): హుస్నాబాద్ మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 39వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ 20 సూత్రాల పథకాలతో ప్రజలకు చేరువైన నాయకురాలు ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయత చేసిన నాయకురాలు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కనబడుతుంది ఇందిరమ్మ ఇచ్చిన భూములు కనబడతాయి ఇప్పటివరకు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన నాయకురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ అని ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం గాంధీ కుటుంబమని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరడం జరిగినది. జిల్లా ప్రధాన కార్యదర్శి మడప యాదవ రెడ్డి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్స్ వల్లపు రాజు, పున్న లావణ్య సది, సింగిల్ విండో డైరెక్టర్ కల్లెపల్లి కావ్య వెంకటస్వామి, వెన్నరాజు, బొంగోని శ్రీనివాస్, బిక్య నాయక్, పోలు సంపత్, చిన్నవేని విద్యాసాగర్ మేదరవేణి శ్రీకాంత్ బూరుగు సతీష్, దానవీని రమేష్, జల్ల రమేష్, పోషవేణి శ్రీశైలం, పున్న రంజిత్, కొండపర్తి నగేష్, పాంపరి సంపత్, పోగుల రాజ్ కుమార్, సావుల రాజయ్య, మారుపాక గణేష్, బందెల హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు సహకరించాలి




జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు): రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు స్వేచ్చాయుత వాతావణరంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణకు భారత ఎన్నికల కమీషన్ షెడ్యుల్ ప్రకటించడం జరిగిందని, కమీషన్ ప్రకటించిన నేపథ్యంలో మాడల్ కోడ్ అమలులోకి రావడం జరిగిందన్నారు. వచ్చే నెల 3 వ తేదిన నోటిఫికేషన్ ప్రకటించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుందని, నవంబర్ 13 న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 15 వరకు అభ్యర్థుల నామినేషన్లు ఉపసంహరణకు చివరి తేదీ అని తెలిపారు. నవంబర్ 30 న పోలింగ్ నిర్వహించడం జరుతుగుందని అన్నారు. డిసెంబర్ 3 న ఓట్ల లెక్కింపు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత అక్టోబర్ 4 న ప్రకటించబడిన రెండవ ఎస్.ఎస్. ఆర్. జాబితా ప్రకారం జిల్లాలోని కొరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలలో 6,87,952 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటరు జాబితాలో ఓటరు నమోదు చేసుకోవడానికి ఈ నెల 31 తో ముగిసిపోతున్నదని తెలిపారు. తొలగించబడిన ఓటర్ల వివరాలను మదర్ రోల్‌లో డిలిషన్ అని గుర్తించడం జరుగుతుందని తెలిపారు. అట్టి జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఉచితంగాను, ఇతర పార్టీల వారికి జాబితాల కోసం నిర్ణిత డబ్బు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఓటరు ఇన్ఫర్మేన్ స్లిప్పులను ఆయా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి పంపిణి చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు, దివ్యాంగులకు, వయో వృద్ధులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో కొన్ని పోలింగ్ కేంద్రాల లోకేషన్లు మార్చడం జరిగిందని, అట్టి వివరాలను రాజకీయ పార్టీల వారికీ అందించడం జరిగిందని, ఆయా పార్టీల వారు సంబంధిత ఓటర్లకు తెలియపరిచి సహకరించాలని కోరారు. ఇప్పటివరకు అందించిన సహకారంతో పాటు రానున్న పోలింగ్ సమయంలో కూడా సహకరించాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు పరుస్తున్నామని, అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టడానికి ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి టీం లు నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతున్నాయని అన్నారు. పట్టుబడిన నగదును సక్రమమైన ఆధారాలు చూపించినప్పుడు ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు అప్పగించడం జరుగుతుందని, ఇప్పటి వరకు 95 కేసులు నమోదు చేసి 1 కోటి 9 లక్షల 55 వేల 920 రూపాయలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అక్రమ మద్యం రవాణా అరికట్టడంతో పాటు బెల్టు షాపులను మూసివేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్రమ రవాణా, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, ఇతర వివరాలపై సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి నగదు, మద్యం రవాణా జరుగకుండా జిల్లా సరిహద్దులో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, నిరంతర పర్యవేక్షణకు సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాలను, ప్రత్యేక బ్యాంకు ఖాతాను ప్రారంభించి తెలియజేయవలసి ఉంటుందని, ప్రతీ ఖర్చును రిజిష్టరులో నమోదు చేయాలని తెలిపారు. అభ్యర్థుల ఖర్చుల వివరాలపై అధికారికంగా షాడో రిజిష్టరును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమాలలో భాగంగా ముద్రించే కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, సోషల్ మీడియా, స్క్రోలింగ్, తక్కువ నిడివి గల అడ్వర్టైజ్ మెంట్లు, తదితర వాటికి ముందస్తుగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి అనుమతి పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా అర్హులైన వారికి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 13 అత్యవసర శాఖలకు సంబంధించిన ఉద్యోగులకు కూడా పోస్టల్ బ్యాలెట్ పద్దతిలో ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 80 ఏండ్ల పైబడిన వారు, 40 శాతం పైబడి అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటినుండే ఓటు హక్కు కల్పించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, పోలింగ్ కేంద్రాలకు వెళ్ళలేని వారు 12 - డి ఫారంలో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని వివరించారు. అట్టి వారికి ఓటు వినియోగించుకునే సమయంలో వీడియోగ్రఫీ నిర్వహించడంతో పాటు ముందస్తు రూట్ మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లు ఓటు వేసే సమయంలో పోలింగ్ కేంద్రానికి ఓటరు స్లిప్ తో పాటు ఎపిక్ కార్డు లేదా కమీషన్ గుర్తించిన 12 ఫోటో గుర్తింపుల కార్డులలో ఏదైనా ఒకదాన్ని వెంట తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో జరిగే ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లలో భాగంగా పంపిణి, స్వీకరణ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ.వి.యం.ల కమిషనింగ్ ఆయా నియోజకవర్గాలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడు తూ.. శాంతి భద్రతల పరిరక్షణకు పోలిస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు, పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలోపు ఎలాంటి గుంపులుగా ఉండకుండా, కేవలం ఓటు వేసేందుకు ఓటర్లు క్యూలో ఉండాలని తెలిపారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి వెంట కమీషన్ ఆదేశాల ప్రకారం ఇతరులను అనుమతించడం జరుగుతుందని సూచన ప్రాయంగా తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన బిల్లులు, రిజిష్టర్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ప్రతీ ఒక్క అభ్యర్థి ఖర్చుల వివరాలు షాడో రిజిష్టర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు డిజిటల్ లావాదేవీలను నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, టోల్ ఫ్రీ, యం.సి.యం.సి, కేంద్రాలను, సి-విజిల్, సోషల్ మీడియా, తదితర విభాగాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు చూపిస్తూ వివరించారు. ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్లు పి. తిరుపతి, సుధీర్, నోడల్ ఆఫీసర్లు రఘువరన్, భీమ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మల్లాపూర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు): లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ మొగిలిపేటలో కంటి వైద్య శిబిరం కు విశేష స్పందన. గ్రామాల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవఖాన సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మొగిలి పేట గ్రామంలో మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరము సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.... ఇప్పటికే మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 30 కంటి వైద్య శిబిరాలను నిర్వహించి 1500 మంది రోగులకు కంటి వైద్య శాస్త్ర చికిత్సలు చేయించినట్లు తెలిపారు. అలాగే ఇప్పటికే మల్లాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం, మూడు బాడీ ఫ్రీజర్లు, రోగులకు సౌకర్యార్థం ఆధునిక బెడ్, తదితర సౌకర్యాలను ప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో సుమారు 75 మందికి కంటి పరీక్షలను నిర్వహించగా, 52 మంది రోగులను ప్రత్యేక బస్సులో రేకుర్తి కంటి దావకానకు తరలించినట్లు పేర్కొన్నారు. మొగిలి పేట లైఫ్ కేర్ మెడికల్ వారు ఉచిత కంటి వైద్య శిబిరానికి సహకారం అందించినందుకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, కార్యదర్శి తోట రాజిరెడ్డి, రేకుర్తి కంటి వైద్యుడు ప్రభాకర్, సభ్యులు తోకల రాజు, మిట్టపల్లి మహేష్, డాక్టర్ వెంకటస్వామి, మార్గం రాజేశ్వర్, ముత్యాల రమేష్, మోర సతీష్, ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కుల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్





జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు): బిఎల్ఎన్ గార్డెన్స్‌లో జగిత్యాల నియోజక వర్గ స్థాయి వడ్డెర కుల సంఘం ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల సంఘాల అభివృద్ధి కి,రాష్ట్రం లో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, మాజీ మంత్రి రాజేశం గౌడ్. అనంతరం టిఆర్ నగర్, విద్యానగర్, వెల్దుర్తి గ్రామం, చల్గల్ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరిన నాయకులు, యువతకి పార్టీ కండువా వేసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు మొగిలి, కౌన్సిలర్ లు రేణుక, కూసరి అనిల్, సర్పంచ్ రాజమణి, నరసయ్య, వెంకటేష్, పాక్స్ వైస్ చైర్మన్ బాపిరాజు, నాయకులు ఎల్లయ్య, యాదగిరి, రాజం, మల్లవ్వ, ఇదయ్య, లింగన్న, రాజేందర్, సుధాకర్, చిన్నారెడ్డి, నరసయ్య, రాజం, లచ్చయ్య, వెంకటేష్, బక్కన్న, పెద్దిరాజు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రత సమగ్రత కోసం పాటుపడతాం

## అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్





జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు): సర్దార్ వల్లాభాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సమావేశ మందిరము లో వివిధ శాఖ అధికారులు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి పునరంకితమవుతామని, తోటి వారందరిలో సందేశాన్ని విస్తరించడానికి కృషి చేస్తానని సర్దార్ వల్లాభాయి పటేల్ దార్శనికత, చర్యల వల్ల లభ్యమైన దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి తోడ్పాటు అందిస్తామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 50 వేల నగదును పట్టివేత



మల్లాపూర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు): ఓబులాపూర్ చెక్ పోస్ట్ వద్ద అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, మెట్ పల్లి డి.ఎస్.పి రవీందర్ రెడ్డి తనిఖీలు నిర్వహించగా, గోధూరు గ్రామం నుండి నుండి ఖానాపూర్ వెళ్తున్న టూ వీలర్ నంబర్. టీఎస్ 01 ఈసీ 7220 ఆపి తనిఖీ చేయగా, ఖానాపూర్ మండలం బాదన కుర్తి గ్రామానికి చెందిన అలిశెట్టి రమేష్ వద్ద ఒక లక్ష 50 వేల రూపాయలు నగదును పట్టుకున్నారు. ఆ డబ్బుకు ఎలాంటి రసీదు లేకుండా తీసుకపోవుచుండగా డబ్బులను సీజ్ చేసి గ్రేవియన్ సెల్ జగిత్యాలకు పంపనయినది. ఇక్కడ మెట్ పల్లి సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై నవీన్ కుమార్, ఎస్ఎస్ టి. డిటి శ్రావణి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జగిత్యాల నియోజకవర్గ పరిధిలో బిజెపిలోకి వలసలు



జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు): రాయికల్ మండలం అయోధ్య మరియు ఉప్పమడుగు గ్రామానికి చెందిన 50 మంది యువకులు, మహిళలు అత్తినేని చందు ఆధ్వర్యంలో, సారంగాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన 50 మంది యువకులు, మహిళలు మండల బిజెపి అధ్యక్షుడు ఎండబెట్ల అరుణ్, గుర్రం భీమయ్య, మద్ది వేణు, మహేందర్ ఆధ్వర్యంలో, జగిత్యాల పట్టణ కింగ్స్ గణేష్ భక్త మండలికి చెందిన 30 మంది యువకులు భారత ప్రధాని నరేంద్ర మోడి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు వీరబత్తిని అనిల్, జిల్లా కోశాధికారి దశరథ్, మండల అధ్యక్షుడు అన్నవేని వేణు, మండల ఉపాధ్యక్షుడు పసుపుణుటి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు జితేంధర్, ఉప సర్పంచ్ రవీందర్, బూత్ అధ్యక్షుడు దుంపేట ధర్మరాజ్, మాజీ ఎంపిటిసి గంగాధర్, మరిపల్లి తిరుపతి, కాటిపెల్లి మహేష్, రాజు, శ్రవణ్ మరియు నాయకులు కార్యకర్తలు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

# మోండా మార్కెట్ వద్ద ఇందిరమ్మ వర్ధంతి



సికింద్రాబాద్ అక్టోబర్ 31 (ప్రజామంటలు): దేశ మాజీ ప్రధాని, కాంగ్రెస్ అధినేత్రి దివంగత ఇందిరాగాంధీ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్ వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ ఎన్.విఠల్, నాయకులు మనీషా, రజనీ ప్రియ, కే.హేమ లత, నజీర్ అడ్డు, సిద్దిఖీ, జమీర్, యాకుబ్, సీపీ శంకర్, పి.రాజేందర్, శ్రీనివాస్ ముది రాజ్, నారాయణ, ఏబీ వేదప్రకాశ్ యాదవ్, లక్ష్మన్ రావు, రాము, సురేశ్, నిరంజన్, జగదీశ్ పాల్గొన్నారు.

# జమ్మికుంటలో బీఎస్పీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం





జమ్మికుంట అక్టోబర్ 31 (ప్రజామంటలు): హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నానని బిఎస్పి పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె ప్రశాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట పాత గ్రీన్ మార్కెట్ పరిధిలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించినందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు రాష్ట్ర అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులకు, తన పేరును ప్రకటించేందుకు తోడ్పడిన స్థానిక నాయ కులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నని, బహుజన బిడ్డను ఆయన నన్ను ప్రజలు అక్కున చేర్చుకొని ఈటల రాజేందర్ ను గజ్వేల్ కు సాగనంపుతారని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ని, కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ ను తమ స్వస్థలాలకు ప్రజలు సాగ నంపి బహుజన సమాజ్ పార్టీ నుండి పోటీ చేసే నన్ను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గాంధీ చౌరస్తాలో పటాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పెద్ద సమ్మయ్య,జిల్లా ఇన్చార్జి మేకల రవీందర్, నార్త్ జోన్ మహిళా కన్వీనర్ ఆకెనపెల్లి శిరీష,జిల్లా అధ్యక్షురాలు మిడిదొడ్డి స్వప్న,హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ బండారి సదానందం, అసెంబ్లీ ఇన్చార్జులు వాసాల రామస్వామి, మారెపల్లి మొగిలయ్య, జమ్మికుంట మండల అధ్యక్షులు రాచపల్లి రమేష్, వీణవంక మండల అధ్యక్షులు కొంగల కుమార్ యాదవ్, ఇల్లంతకుంట మండల ఉపాధ్యక్షులు రేణిగుంట్ల రంజిత్ లు తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (01-10)_times of varha main (13-2).qxd 11/1/2023 1:42 AM Page 5



# ప్రజల గోస-బిజెపి భరోసా పేరుతో

# గడప గడపకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు వివరిస్తాం

**డా. భోగ శ్రావణి ప్రవీణ్**



**జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు):** కేంద్రం నుంచి వచ్చే నిధులను ఇతర పథకాలకు దారి మల్లించి, కేంద్రం పైసా ఇవ్వలేదని బద్నామ్ చేసే కుట్రకు బిఆర్ఎస్ తెరలేపిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటి పెల్లి గ్రామంలో ప్రజల గోస - బిజెపి భరోసా పేరుతో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ.... తాటిపెల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ రావడం లేదని, ఒకవేళ భగీరథ నీళ్లు వచ్చి, తాగే వారు బీఆర్ఎస్ కు ఓటయ్యాలని, నీళ్లు రావడం లేదనే వారు మాత్రం బిజెపికి ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం, మోదీ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని, కేంద్రం నుంచి వచ్చే నిధులను దారి మల్లించి, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని ప్రజలను దారి మల్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిగారు ఏనాడైనా నిరుద్యోగులు, పట్టభద్రుల సంక్షేమం కొరకు దీక్షలు చేశారా? ధర్నా లు చేశారా? ఏనాడైనా శాసన సభలో నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యలు లేవనేత్తారా? అని ఆమె ప్రశ్నించారు. ఇంకా రెండేళ్లు పదవికాలం ఉండగ, పదవుల కోసం వేంపరలాట ఎందుకు? అని జీవన్ రెడ్డికి శ్రావణి చురకలు అంటించారు. ఇన్నేండ్లు మహిళలతో ఓట్లు వేసుకున్నారని, ఈ సారి మహిళలకు అవకాశం ఇవ్వలని శ్రావణి డిమాండ్ చేశారు.ప్రజల గోస - బిజెపి భరోసా యాత్ర పేరుతో గడప గడప కు వెళ్తున్నామని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో గ్రామాలు, పట్టణాలకు మరింత నిధుల వరద వచ్చి, ఊహించని అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అక్షేపించారు. తెలంగాణా ప్రభుత్వం ఎకరాకు 10 వేలు ఇస్తే, బిజెపి ప్రభుత్వం ఎకరాకు సుమారు 24,600/- సబ్సిడీ, సమ్మాన్ నిధుల కింద విడుదల చేస్తుందన్నారు. రైతుల కోసం బిజెపి కన్నా బీఆర్ఎస్, కాంగ్రెస్ లు చేసింది ఏమి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సగం వాటా కలిగి ఉండి ముత్యం పేట్ చెక్కర ఫ్యాక్టరిని ఎందుకు తెరవడం లేదని రాష్ట్ర ప్రభుత్వన్ని ప్రశ్నించారు. ఎంపీగా గెలిచినా సీఎం తనయ కవిత, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు ఎందుకు పదవులు అనుభవించిన తెరిపించడంలో విఫలం అయ్యారని విమర్శించారు. బిజెపి అధికారంలోకి రాగానే మొదటగా చెరుకు కర్మాగారలను తెరిపిస్తామని ఎంపీ అర్వింద్ స్పష్టమైన హామీ ఇచ్చారాని రైతులు గమనించాలని కోరారు. సంక్షేమం పథకాలకు అన్నిటికి రేషన్ కార్డు తప్పనిసరి చేసిన రాష్ట్ర ప్రభుత్వం , పదేళ్లు గడిచిన ఒక్క కొత్త రేషన్ కార్డు ఎందుకు ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అనేక మంది లబ్ధిదారులు దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలకు అనర్హులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత, బిసి బంధు పథకాలు గులాబీ బంధు గా మారాయన్నారు. ఉజ్వల పథకం కింద మోదీ ఉచిత సిలిండర్ లు ఇస్తుంటే, కాంగ్రెస్ వాళ్ళు రూ. 400 లకే సిలిండర్ అని గోడలపై రాతలు రాసుకోవడం విడ్డురంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అంటూ విస్తృత ప్రచారం చేసుకుంటుందని, కానీ కాంగ్రెస్ లో గెలిచిన వారు వేరే పార్టీలోకి వెళ్ళరనే ఒక్క గ్యారంటీని ప్రజలకు ఇవ్వగలరా అని శ్రావణి ప్రశ్నించారు. ఎవరెన్ని కుట్రలు చేసిన, ఎంత అర్భాటలతో ప్రచారం చేసిన చివరికి గెలుపు బీజేపీ దేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, ఎంపిటిసి పూదరి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్నే నర్సింహారెడ్డి, రూరల్ మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ కొక్కుల గణేష్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు నీరేటి వెంకటేష్, బక్కశెట్టి నాగరాజ్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కురుమ రమేష్, ఓల్లాల రాజశేఖర్, చేని శ్రీకాంత్, జంగా తిరుపతి, ఐటి సెల్ కన్వీనర్ పూదరి గణేష్, కోల గంగిరెడ్డి, బియ్యని రాజేందర్, ఏంబరి శేఖర్, పుదరి దరి, నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## స్వపరిపాలన అందించిన గొప్పనేత

## ఇందిరాగాంధీ



**కోరుట్ల అక్టోబర్ 31 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్ లు మాట్లాడుతూ.... భారత మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 39 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశాన్ని నడిపించిన చరిష్మా గల వివాదాస్పద రాజకీయ నాయకులలో ఇందిరా గాంధీ అగ్రగణ్యులు. ఉక్కు మహిళా భారత తొలి మహిళా ప్రధాని అని కొనియాడారు. 1959లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మొదలైన వారి ప్రస్థానం పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘ సంస్కర్త ఇందిరా గాంధీ. ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకొని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహానీయురాలు. 1984 అక్టోబర్ 31 న ఇందిరా గాంధీ తుది శ్వాస విడిచారు. భారతీయుల మహిళకి రాజకీయ రంగంలో వారి శక్తి సామర్థ్యాలను తెలియజేస్తూ, నాటికి, నేటికి దశ, దిశ చూయించిన మహిళా నాయకురాలు ఇందిరా గాంధీ నేడు వారు లేని లోటు ప్రజలకు ముఖ్యంగా మహిళలకి తీర్చలేనిన్నారు. ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా పిలువబడే ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నాయకుల ప్రజల హృదయాల్లో ఎప్పటికి చిరస్మరణీయులు ఉంటారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కార్యదర్శి మ్యాకల నర్సయ్య కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, నజ్జుముజిబిత్ బారి, విజయ్, ఇర్షాద్ అలీ, ఎతిరాజం, శశి, నిమ్మ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

**కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన**

## ఓయు జేఏసి అధ్యక్షుడు డా. ఎల్చల దత్తాత్రేయ



**హైదరాబాద్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, జైలు జీవితం అనుభవించిన విద్యార్థి నేత, ఉద్యమ సమయంలో అదిలాబాద్ జిల్లా మొదలుకొని మొత్తం తెలంగాణ ప్రాంతం విద్యార్థి ఉద్యమ చైతన్య బస్సు యాత్రలు నిర్వహించిన దీరోద్దాత్త, కేసిఆర్ సైతం పేరు పెట్టి పిలిచే సన్నిహితం కలిగిన ఉద్యమ చైతన్యం ఓయు జేఏసి అధ్యక్షుడు డా. ఎల్చల దత్తాత్రేయ మంగళవారం కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దీనితో విద్యార్థి లోకం ఉద్యమ పార్టీ అయిన బిఆర్ఎస్ సొంత గూటికి చేరినట్లు అయ్యింది.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**ఎల్కతుర్తి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని రైతులు 10 రోజుల నుంచి వరి కోతలు కోయడం జరుగుతున్నది. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు ఐకెపి సెంటర్లను ప్రారంభించలేదు. వెంటనే వాటిని ప్రారంభించి రైతులకు దళారుల నుంచి విముక్తి కలిగించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు కోరారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చేయాలని, లేకుంటే రైతు పక్షాన ఆందోళన చేయవలసి వస్తుందని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు తెలియజేశారు.

## కల్వర్టు చిన్న చిన్న మరమ్మత్తుల కోసం

## ఆర్థిక సహాయం


**మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవదాస్ రూ. 10, 000**



**కథలాపూర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంకు చెందిన కథలాపూర్ మండలం లోని మారుమూల గ్రామం అయిన తుర్తి. నిన్న దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి తన వంతు సహాయాన్ని అందిస్తానని డైరెక్టర్ దేవదాస్ పది వేయిల రూపాయలు కల్వర్టు చిన్న చిన్న మరమ్మత్తుల కోసం ఆర్థిక సహాయం చేశారు రైతుల కోసం గ్రామం కోసం ప్రధాన రహదారి ఇదే అని ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా మా కలలు ఎన్నడు నెరవేరుతాయని ఆశగా చూస్తూ చేసిన సహాయం చిన్నదే కావచ్చుకానీ ప్రయాణికులకు గ్రామస్తులకు రైతులకు ఎంతోగానో ఉపయోగపడుతుంది అని ముందుకు వచ్చి దగ్గర ఉండి మరమత్తులకు డబ్బులు ఖర్చు చేసి మరమత్తులను చేశారు. అయినా కానీ ఈ సమస్య ఎప్పుడు ఉంటుందని బ్రిడ్జి ఎప్పుడు అయితుందో అని వాపోతున్నారు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అలా కాకుండా బ్రిడ్జి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం యంత్రాంగం మా తూర్తి ఊరిని దృష్టిలో పెట్టుకొని వచ్చే ఎమ్మెల్యేలు ఎంపీలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు స్పందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో దేవదాస్, రమేష్, మోహన్, రాంబాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని**

## సద్వినియోగ పరుచుకోవాలి



**జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు):** పట్టణ ప్రాథమిక కేంద్రంలో, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ప్రతి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపడుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ప్రతి మంగళవారం పరీక్షలు నిర్వహించబడునని జిల్లా ఉపవైద్యాధికారి ఎన్. శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. దీనికిగాను మహిళలకు వచ్చే మూడు రకాల క్యాన్సర్లను గుర్తించడానికి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రక్తహీనత, అధిక బరువు, మహిళల నెలసరి సమస్యలు లేడీ డాక్టర్ ద్వారా పరీక్షించబడునని రొమ్ములో గడ్డలు ఉన్నట్లయితే హైదరాబాద్ క్యాన్సర్ ఆస్పత్రికి పంపి అక్కడ తగు చికిత్స చేయించబడునని రేడియేషన్ చేయించబడునని అంతేకాకుండా థైరాయిడ్, సి బి పి పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. జిల్లా మొత్తంలో ఏడు కేంద్రాలు కొనసాగుతున్నాయని, వీటిలో 3 జగిత్యాల పట్టణంలో ఉన్నాయని ప్రతి మంగళవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి ఎన్. శ్రీనివాస్, డా. జైపాల్ రెడ్డి తెలిపారు. డా. చైతన్య రాణి, పి.హెచ్.ఎం. వేణుగోపాల్, స్టాఫ్ నర్సు సౌజన్య పాల్గొన్నారు.

## సూరారంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే

## వొడితల ఎన్నికల ప్రచారం



**ఎల్కతుర్తి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మరియు హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ బాబు, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగడ నాగేష్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు కడరాజు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, సింగల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, సూరారం గ్రామ సర్పంచ్ సాంబమూర్తి గౌడ్, ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్, సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు మేకల బాబు, యూత్ నాయకులు, మహిళలు, సూరారం గ్రామ ప్రజలు మొత్తం బ్రహ్మారథం పట్టారు. మహిళలు బతుకమ్మలు పట్టుకొని, బోనాలు ఎత్తుకొని సతీష్ బాబును ఎంతో గౌరవంగా ఆహ్వానించడం జరిగినది. ఈసారి కూడా మళ్లీ కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రజలంతా ముక్తకంఠంతో చెప్పారు. సతీష్ బాబు ఎంతో ఆనందంగా మహిళలను గ్రామస్తులను ఎల్లవేళలా మీకు ఎలాంటి ఆపద వచ్చినా కూడా అందుబాటులో ఉండి మీకు సేవ చేయడమే నా కర్తవ్యంగా భావిస్తున్నానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల మహిళా నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఏఐటియుసి ఆవిర్భావ వేడుకలు




**జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు):** అఖిల భారత ట్రేడ్ కాంగ్రెస్ యూనియన్ 104 ఆవిర్భావ వేడుకలు మంగళవారం జగిత్యాలలో ఘనంగా జరిగాయి. స్థానిక బీట్ బజార్ లోని ఏఐటియుసి కార్యాలయంలో జిల్లా సెక్రటరీ ముక్రం జెండా ఎగురవేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముక్రం మాట్లాడుతూ 1920 లో మొదటి మహాసభ తో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పడిన ఏఐటియుసి నేటికి 104 వ ఆవిర్భావ వేడుకలను జరుపుకొందన్నారు. ఆనాడు లాలాలజపతి రాయి అధ్యక్షతన జరిగిన మొదటి మహాసభకు ఎందరో స్వాతంత్ర పోరాట యోధులు తమ సందేశాన్ని పంపారన్నారు. ఆనాటి నుంచి కార్మిక, కర్షక సమస్యలను పోరాడి పరిష్కరిస్తూ వస్తున్న ఏఐటియుసి నేడు పెట్టుబడిదారీ వ్యవస్థ ఏర్పడగా దోపిడిలేని సమాజ నిర్మాణ నిర్మాణానికి పోరాడడం తప్పదన్నారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏఐటియుసి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కిరణ్, డి.వి.రాజు, దేవయ్య, ధర్మయ్య, మోయిజ్, కొక్కుల శాంత, అంకమ్మ, అనసూయ ఉన్నారు.

## మిస్టర్ తెలంగాణ విజేత

## 'యూసుఫ్' కు మంత్రి తలసాని అభినందన

**సనత్ నగర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** మిస్టర్ తెలంగాణ బాడి బిల్డింగ్ పోటీలలో బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ కళారంగ్ కాలనీకి చెందిన మహమ్మద్ యూసుఫ్ విజేతగా ప్రథమ స్థానం గెలిచి బంగారు పతకం సాధించారు. ఈ పోటీలు ఇటీవల నగరంలో జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మహమ్మద్ యూసుఫ్ ను అభినందించారు. బాడీ బిల్డింగ్ పోటీల్లో రాణిస్తూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని పెంచుతున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. బీఆర్ఎస్ పద్మారావు నగర్ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కళారంగ్ కాలనీ అధ్యక్షుడు జావేద్, విజేత యూసుఫ్ తండ్రి ఉమరుద్దిన్, సాజిదా బేగం, గౌసియా బేగం, కళావతి, నర్సింగ్ రావు పాల్గొన్నారు.




## వడ్లకొండ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆఫీస్ లో కొమ్మూరిప్రతాప్ రెడ్డి సమక్షంలో వడ్ల కొండ గ్రామంనుండి వివిధ పార్టీ ల నుండి 30 మంది కార్యకర్తల కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చేరిన వారిలో డాక్టర్ నామాల ఎల్లేష్ గౌడ్, (లైఫ్ కేర్ హాస్పిటల్ ఎం.డి) నామాల రమేష్ గౌడ్, అప్పగోని ఎల్లయ్య, నామాల రవి. దండుగుల శంకర్, దండుగుల కొంరయ్య, మల్లయ్య, రాములు, ఉప్పలయ్య, దర్శనం, యుగేందర్, రాజు, చెంద్రయ్య, నర్సింహులు, కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో జనగామ అభివృద్ధి సాధ్యమని, రాబోయే కాలం లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ముందు ఉండి పని చేస్తామని అందరం కలిసి కట్టుగా పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తామని ముక్తం కంఠం తో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లింగాల నర్సిరెడ్డి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, వడ్లకొండ గ్రామ అధ్యక్షులు ధర్మేందర్, మాజీ అధ్యక్షులు గుండె అయిలయ్య, ఉపసర్పంచ్ గాజె అనిల్, 1వ వార్డ్ మెంబర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఎన్నికల ఖర్చుల నిమిత్తం రూ.50 వేల చెక్కును అందజేసిన నర్సింగాపూర్ సర్పంచ్ సరోజన మల్లారెడ్డి.**



**రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా జీవన్ రెడ్డి కి తనవంతు సహాయంగా చల్గల్ గ్రామానికి చెందిన శ్రీనిత్య తన కిడ్డి బ్యాంక్ లో జమ చేసిన 4791 రూపాయలు ఎన్నికల ఫండ్ కోసం ఇవ్వడం జరిగింది. తను చేసిన సహాయానికి జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు.**



# కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం

## స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట అక్టోబర్ 31 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న గారి ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడమైనది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న మాట్లాడుతూ ఇందిరా గాంధీ గారు భారతదేశానికి ఆమె చేసిన సేవలు మరువలేనివి అని ఆమెను ఐరన్ లేడిగా పేరు గావించబడినది అని కొనియాడారు.ఆమే భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి అని ఆమె దేశ ప్రజలకు చేసే సేవలు మరువలేవని బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఆమె లేని లోటు దేశానికి ఎంతో బాధాకరం అని ఈ సందర్భంగా తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాష, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొట్టె ప్రభుదాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు పోతుల శ్రీనివాస్, కమిటీ ముఖ్య సలహాదారులు పందిళ్ళ శంకర్,ప్రదాన కార్యదర్శి చిలువేరు రాజమౌళి, కార్యదర్శి గుర్రపు మురళి,సహయ కార్యదర్శి లింగంపల్లి లింగారావు, మాజీ బిసి సెల్ పట్టణ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర, వార్డ్ ల అద్యక్షులు గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్, దన్నాయకుల మనోజ్ రెడ్డి,బోళ్ళ కుమార్,జక్కె లక్ష్మయ్య, లోకిని అంజి, సాయి, కుమార్, నర్సయ్య, రాకేశ్,పుల్లూరి శ్యాం, సారయ్య,రాంచంద్రు తదితర 50 కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షునిగా జాగరి అశోక్ యాదవ్



**మహాదేవపూర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక సీనియర్ పాత్రికేయులు సట్ల మురళి జిల్లా యూనియన్ నాయకులు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. మహాదేవపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జాగరి అశోక్ యాదవ్, ఉపాధ్యక్షులుగా తూటిచర్ల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి గా షఫీ సంయుక్త కార్యదర్శిగా చీర్లవంచ రమేష్ చారి, కోశాధికారిగా వీర గంటి రాజమౌళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అధ్యక్షుడు కార్యవర్గ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కాత్రేవుల లచ్చన్న, ముబీన్, జమీల్, అడప రమేష్, అన్ని పత్రికల ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## సామాజిక మిత్రుల దాతృత్వం

### కిడ్నీల సమస్య గల బాధితురాలికి రూ. 1.33 లక్షల సాయం

### రామ కిష్టయ్య సంగన భట్ల



**ధర్మపురి / మల్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు):** గత 15 నెలల క్రితం రెండు కిడ్నీలు చెడిపోగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత మహిళకు వైద్య ఖర్చుకోసం ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.33 లక్షలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన జెల్లేల మీనాక్షి కిడ్నీల సమస్యతో బాధపడుతుంది. భర్త రమేష్ ఉపాధి కోసం ద్విచక్ర వాహనంపై పలు గ్రామాల్లో తిరుగుతూ చెద్దర్లు అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పేద కుటుంబం కావడంతో కుటుంబ పోషణ భారం కాగా భార్య వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయి. 'మీనాక్షి'కి వారానికి మూడు రోజులు జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తుండగా, డయాలసిస్ ఉచితంగా చేస్తున్నప్పటికీ రవాణా ఖర్చులు, మందుల ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్నారు. ఇదిలా ఉండగా డయాలసిస్ చేయడానికి గత నాలుగు నెలల క్రితం సర్జరీ చేసి పైపు వేయగా, కొద్దిరోజుల క్రితం సర్జరీ ఫెయిల్ అవడంతో తిరిగి సర్జరీ చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. సర్జరీ చేయడానికి రూ. 1 లక్ష ఖర్చు చేయాల్సి ఉండగా ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో సర్జరీ చేయించుకోలేకపోతున్నారు. వీరి దినస్థితిని ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలుసుకొని బాధిత మహిళకు వైద్య ఖర్చుల కోసం సాయం అందించాలని అక్టోబర్ 4 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి తన భర్త కు చెందిన హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ ఖాతాను పొందుపరిచాడు. ఫేస్ బుక్ పోస్ట్ కి సంబంధించిన దాతలు రూ. 1.33 లక్షలు బ్యాంకు ఖాతాకు పంపించారు. దాతల అందించిన విరాళాలను సామాజిక సేవకుడు రమేష్ మంగళవారం జగిత్యాల హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా బాధితురాలి భర్త కు పంపిణీ చేయించారు.

## ఎల్కతుర్తి ఆర్ఎంపీ, పి.ఎం.పి. డాక్టర్ల నూతన అధ్యక్షునిగా దేవేందర్ రెడ్డి





**ఎల్కతుర్తి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి డాక్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక చేయడం జరిగినది. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా దేవేందర్ రెడ్డిని అధ్యక్షులుగా నియమించడం జరిగినది ఆర్.ఎం.పి పిఎంపి డాక్టర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ముందుండి వాళ్ళ ఇబ్బందులకు గురి కాకుండా సేవ చేస్తానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని హామీ ఇవ్వడం జరిగినది మండలంలోని ఆర్ఎంపీలు పి ఎం పి డాక్టర్లంతా ఆనందం వ్యక్తం చేశారు.

## పచ్చటి తెలంగాణలో చిచ్చు పెట్టిన కాంగ్రెస్

**కథలాపూర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి జడ్పీటీసీ నాగం భూమయ్య మరియు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడీల గంగ ప్రసాద్ లు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి గత పదేళ్లలో అంచెలంచెలుగా ఎదిగి అన్ని రంగాల్లో తన విజయాలను నమోదు చేస్తూ పచ్చని పొలాలతో, పుష్కలమైన నీటి వనరులతో అత్యధిక తలసరి ఆదాయంతో రాష్ట్రం దూసుకుపోతోందని ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో గ్రామీణ పరిపాలన నిర్వహణలో ఎన్నో విజయాలు తెలంగాణ నమోదు చేసుకుందని కేంద్ర ప్రభుత్వ సంస్థలే అనేక మార్లు తెలంగాణ విజయాలను గుర్తించి అవార్డులు ఇచ్చిన సందర్భాల్ని గుర్తు చేస్తూ ఇంత పచ్చటి తెలంగాణని చూసి ఓర్వలేక కడుపు మంట తో కాంగ్రెస్ తన ట్రేడ్ మార్క్ హింసా రాజకీయాలకు తెర తీసిందని అసలు కాంగ్రెస్ అంటేనే కల్లోలం అని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పాలనలో ఫ్యాక్షన్ రాజకీయాలు, హత్య రాజకీయాలు, హింసా రాజకీయాలు ఏవిధంగా జడలు విప్పి కరాళ నృత్యం చేశాయో అందరికి తెలుసని అన్నారు. తెలంగాణలో ఉన్న అనేక మంది రాజకీయ నాయకులలో అత్యంత సౌమ్యులు, మృదు స్వభావి అయిన కొత్త ప్రభాకర్ రెడ్డి రెండు సార్లు ఎంపీ గా గెలిచి మూడవ వ సారి ఎమ్మెల్యే గా బరిలోకి దిగితే ఆయన మీద అత్యంత పాశవికంగా జరిగిన దాడి హేయమైనదని ఆయనపై హత్యాయత్నానికి దుండగుడిని పురిగొల్పిన వారందరి వివరాలు సేకరించి వారి దాష్టీకాన్ని చట్టం ముందు నిలబెట్టి దోషులందరిని వారు ఏ స్థాయి వారైనా తీవ్రమైన శిక్ష విధించే పని తెలంగాణ పోలీస్ శాఖ ఒక బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని భారత రాష్ట్ర సమితి కోరుతోందని కాంగ్రెస్ రక్త చరిత్ర అనునిత్యం రాష్ట్రాన్ని అల్లకల్లోల పరిచి ఆర్థికంగా అస్థిర పరిచి రాజకీయ పబ్బం గడుపుకుంటోందని 1991 లో ఒక ముఖ్యమంత్రిని గద్దె దించడం కోసం మత సామరస్యానికి మారుపేరైన హైదరాబాద్ నగరంలో మత కలహాలు రేపి సుమారు 400 మందిని పొట్టన పెట్టుకున్న దుష్ట చరిత్ర కాంగ్రెస్ సొంతమని నాలుగు ఓట్ల కోసం కాంగ్రెస్, బీజేపీ నేతలు విచ్చలవిడిగా, అడ్డూ అదుపూ లేకుండా, చిన్నంతరం పెద్దంతరం చూడకుండా వాడుతున్న భాష తెలంగాణ భవిష్యత్తుకు మంచిది కాదన్న కేసీఆర్ మాట అక్షరసత్యమైందని అన్నారు.నాయకులు నోటికొచ్చినట్టు మాట్లాడుతుంటే.. చేతికొచ్చినట్టు చేస్తామన్నట్లుగా కార్యకర్తలు తీవ్రవాదులుగా మారుతున్నారన్నారు హత్యాయత్నంలో కొత్త ప్రభాకర్ రెడ్డి కి తీవ్రగాయాలయ్యాయి. గన్ మెన్ కాపాడటం సకాలంలో వైద్యసదుపాయం అందడం వల్ల ఆయన తృటి లో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి అది అందని ద్రాక్షేనని అర్థమైందని అన్నారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ దూసుకు పోతుండడం.. కేసీఆర్ హ్యాట్రిక్ విజయమని సర్వేలు ముక్తకంఠంతో చెప్పండటం, టికెట్ల అమ్మకాలతో పార్టీ రచ్చరచ్చగా మారడం, ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులంతా పార్టీ నుంచి వెళ్లి పోతుండటంతో రేవంత్ రెడ్డి బ్యాచ్ కి ఓటమి తప్పదని అర్థమైంది. ఆ నిస్పృహలోనే అది నీచ రాజకీయాలకు ఒడిగడుతున్నదన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ 13 ఏండ్ల పాటు నడిపారని,రాష్ట్రాన్ని సాధించి శాంతి యుతంగా.. ప్రశాంతంగా! గత పదేండ్లుగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలిస్తున్నారని



తూటా పేలకుండా, కర్ఫ్యూ రాకుండా ఒకప్పుడు అనేక అలజడులతో అతలాకుతలమైన తెలంగాణను తల్లికోడి పిల్లల్ని కాపాడుకున్నట్టు.. రక్తపు చుక్క చిందకుండా కేసీఆర్ కాపాడుకుంటూ వస్తున్నారని ఫలితంగానే గత పదేండ్లుగా శాంతికి చిరునామాగా మారిందని అన్నారు.ఇటువంటి తెలంగాణలో అధికారం కోసం.. కాంగ్రెస్, బీజేపీలు చిచ్చు పెడుతున్నాయని కేసీ ఆర్ చెప్పిన మాట నేడు నిజమైందని దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగిందని, చేసింది ఒక కాంగ్రెస్ కార్యకర్త అని తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పర్వంలో ఒక అభ్యర్థిపై హత్యాయత్నం జరగడం బహుశా ఇదే మొదటిసారి. ఇంత జరిగినా కాంగ్రెస్ కు జ్ఞానం రాలేదని ప్రభాకర్ రెడ్డిపై దాడి అంతా డ్రామా అని చూపించడానికి మొదట ప్రయత్నించి విఫలమైందని తర్వాత దాడి చేసిన వ్యక్తి తమ వాడు కాదని చెప్పడానికి అది ఫేక్ ప్రచారాలకు దిగిందని ఫొటోలు మార్ఫ చేసి అతడిని బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తగా చూపించడానికి ప్రయత్నించిందని విపక్షాలకు, తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఎప్పటి నుంచో చెప్తు న్నారని అన్నారు.అనేక సార్లు ఆవేదన కూడా వ్యక్తం చేశారని ప్రతిపక్షనేతల, ముఖ్యంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి, బీజేపీ నేతలు బండి సంజయ్, అర్వింద్, ఈటల రాజేందర్ తదితరుల మాటలు, చేతలు ఏ మాత్రం బాగాలేవని, ఈ విద్వేష ధోరణి సమాజాన్ని విషపూరితం చేస్తున్న దని.. ప్రజల మనసులు కలుషితం అవుతున్నాయని.. ఇది తెలంగాణకు మంచిది కాదని కేసీఆర్ ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారని ఆయన అనుమానమే నిజమైందని అనుకున్నంతా జరిగిందని పచ్చటి తెలంగాణలో నెత్తుటి రాజకీయం మొదలైందని ఎంతో మంది రాజకీయ నాయకులూ కాంగ్రెస్ రక్త దాహానికి బలైపోయిన దృష్టాంతాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో లెక్కకు మిక్కిలిగా కనపడతాయని ఆ నేర చరిత్రను తెలంగాణ దరి చేరనీయకుండా రాష్ట్రాన్ని కడుపులో పెట్టుకుని కన్నా బిడ్డలా కాపాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని, వారి పరిపాలనా సామర్థ్యాన్ని చూసి ఓర్వలేక తన కడుపు మంటను కత్తులతో చల్లార్చుకోవాలని కాంగ్రెస్ ఉబలాట పడుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి , జెడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్దినేని నాగేశ్వర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గడీల గంగాప్రసాద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్, మైస శ్రీధర్, రమేష్, వెంకట స్వామీ, బంటు గంగారాజం, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారంలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



**బుగ్గారం అక్టోబర్ 31 (ప్రజామంటలు):** పేదలకోసం ఆలోచించి, పేదలకు మేలు చేసింది, మళ్ళీ చేసేది కూడా కాంగ్రెస్ పార్టీ అని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు. హరితవిప్లవం, పేదరిక నిర్మూలనకై కృషిచేసిన భారతదేశపు మొదటి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మహనీయురాలికి బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం వర్ధంతి వేడుకలను ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వేముల సుభాష్ మాట్లాడుతూ.... ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని దానికోసం మా వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దనవేణి శంకర్, మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, అసెంబ్లీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సిగిరి అంజిత్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు కొడిమ్యాల అంజిత్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగా శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తాడేపు లింగన్న, పోనకంటి కైలాసం, రెంటం శ్రీధర్, నక్క శంకర్, గుర్రాల గంగారాం, దశర్తి పోసన్న, దూడ పోసరాజు, దూడ కిరణ్, లోకేష్, అశోక్, వంశీ, ఇల్లంధుల శ్రీనివాస్, రాచర్ల గంగన్న, గంజి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆశీర్వాదం కోసం వస్తున్నాన్న వొడితల సతీష్ కుమార్



**ఎల్కతుర్తి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలో ప్రచారం నిర్వహించిన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్. ముఖ్య అతిథులుగా హుజురాబాద్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ మంత్రి పెనుగాల పెద్దిరెడ్డి హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ఎంపీపీ మేకల స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.... రెండు పర్యాయాలు మీరిచ్చిన విజయంతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తూ కలియ తిరుగుతూ.... గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు మీకు అందిస్తూ మీ క్షేమమే నా క్షేమంగా భావిస్తూ అహర్నిశలు సంక్షేమం కోసం కృషి చేస్తూ, మీకు అన్నగా తమ్ముడిగా మీలో ఒక్కడిలా మీ కుటుంబ సభ్యునిలా ఉంటున్నాను. రెండు పర్యాయాలు మీరు ఇచ్చిన ఎన్నికల గెలుపు స్ఫూర్తి తో మీ ముందుకు వస్తున్నాను. రాబోవు రోజుల్లో కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీ ఆశీర్వాదం కోసం మీ ఊరికి వచ్చాను. జన ప్రభంజనంతో మాకు ఘన స్వాగతం పలుకుతూ నాకెంతో ధైర్యాన్ని ఇచ్చారు. తెలంగాణలో రాష్ట్రంలో మళ్లీ రాబోతున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమానికి పట్టం కట్టండి అని పిలుపునిచ్చారు. మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేయలేని అనేక సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు సుధీర్ కుమార్ మాట్లాడుతూ.... హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న నాయకుడు సతీష్ కుమార్, కాంగ్రెస్ బిజెపి పాలించే రాష్ట్రాల్లో వారు అమలు చేయలేని పథకాలను తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించండని కోరారు. ఈ సందర్భంగా సూరారం వల్లభాపూర్ వీరనారాయణపురం, దగ్గువారి పల్లి, కోతుల నడుమ, శాంతినగర్, పెంచికలపేట, గ్రామాలలో ప్రచార%శీ% నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు



**జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు):** పట్టణంలోని తారక రామ నగర్, బుడగ జంగాల కాలనీలలో జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఎం. వీరలక్ష్మి సిడిపివో మాట్లాడుతూ అందరు సమిష్టిగా ఉండి ఐక్యమత్యంగా ఉంటేనే అన్ని పనులు సాధ్యమవుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలచే ప్రతిజ్ఞ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ ఎల్. రాణి, జే. లావణ్య అంగన్వాడి టీచర్లు దయావతి, జ్యోత్స్న, గాయత్రి, వనిత, వసంత, రజిత, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

### ఎస్పీ కాలేజీలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి




**సికింద్రాబాద్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం పద్మారావునగర్ లోని ఎస్.పీ కాలేజీ లో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... విద్యార్థులు పటేల్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. దేశ స్వాతంత్రం తర్వాత దేశంలో ఉన్న అనేక సంస్థానాలను దేశంలో కలపినట్టు వంటి ఉక్కు మనిషి పటేల్ అని కొనియాడారు. కాలేజీలో పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ సమైక్యతా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రెసిడెంట్ ఎస్.రాజేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. సురేందర్ రెడ్డి, ట్రెజరర్ సూరజ్ సింగ్, ప్రిన్సిపాల్ డా.ఎన్.హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ పట్టణం 28, 29, 30వ వార్డులలో బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వార్డు ప్రజల స్వాగతం. పూలమాల వేసి స్వాగతం తెలపిన బిఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, ఎండీ మాజీద్, గోవింద్ రెడ్డి, పిట్టల రాజేష్, సౌడ మహేష్, ఎండీ ఫయాజ్, సాయిలు.



జనగామ జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉన్న 6 కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ పోస్టులను స్థానిక నిరుద్యోగ గిరిజనులతో భర్తీ చేయాలని కోరుతూ జనగామ పురపాలక సంఘం రెండవ వార్డ్ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత ఇచ్చిన ఫిర్యాదును కలెక్టరేట్ ఏవో రవీందర్ కు అజ్మీర మల్లేష్ కొమురవెల్లి కలిసి భూక్యా చందు నాయక్ వినతి పత్రం అందజేత..

# చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే చర్యలు

### 10 కేజీల ఎండు గంజాయిని స్వాధీనము చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

### జనగామ ఎక్సైజ్ సి.ఐ. ప్రభావతి



**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జనగామ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్. కృష్ణ ప్రియ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రవీణ్ ఆదేశాల మేరకు ఎన్నికల విదుల్లో భాగంగా జనగామ రైల్వే స్టేషన్ ప్రాంతంలో జరిపిన తనిఖీల్లో సంకర్ కుమార్ యాధవ్ తండ్రి (సురేష్ యాదవ్) అనే బీహార్ కి చెందిన వ్యక్తి వద్ద అక్రమంగా కలిగి ఉన్న 10 కేజీల ఎండు గంజాయిని స్వాధీనము చేసుకోవటం జరిగిందని జనగామ ఎక్సైజ్ సి.ఐ. ప్రభావతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిని జనగామ కోర్ట్ లో హాజరు పరచి రిమాండ్ కి పంపుట జరిగిందన్నారు. పట్టుకొన్న గంజాయి విలువ సుమారు రెండు లక్షల యాభై వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. ఈ తనిఖీ లోఎక్సైజ్ ఎస్సై లు సి.హెచ్. జనార్దన్, కె. రాధిక, సిబ్బంది ఖలీల్, శ్రావణ్, సోమేశ్వర్ పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ నేపద్యంలో ఎవరయినా చట్ట విరుద్దమైన పనులకు పాల్పడినా, గంజాయి అమ్ముట, కొనుట, బెల్టు షాపులు నిర్వహించినా, గుడుంబా క్రయ విక్రయాలు జరిపినా కఠిన చర్యలకు బాద్యులు అవుతారని, పిడి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ నేపద్యంలో నేపథ్యంలో ఇప్పటివరకు స్టేషన్ పరిధిలో 65 అక్రమ మద్యం, గుడుంబా కేసులు నమోదు, 22 మంది వ్యక్తులను అరెస్ట్ చేశామని, 4 వాహనాలను సీజ్ చేశామని ఎక్సైజ్ సి.ఐ ప్రభావతి తెలిపారు.




## బాలీవుడ్‌లో బేబి సినిమా రీమేక్

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం బేబీ. 'కలర్ ఫోటో' వంటి సినిమాకి కథ అందించిన సాయి రాజేష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ముక్కోణపు ప్రేమకథా నేపథంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద మంచి విజయం సాధించింది. ముఖ్యంగా యువతకు బాగా కనెక్ట్ అయ్యింది. ఇప్పుడీ సినిమా రీమేక్ గా హిందీలోకి వెళుతుంది. స్వయంగా సాయి రాజేష్ హిందీ వెర్షన్‌కి దర్శకత్వం వహించనున్నారు. ఈ రీమేక్‌లో బాబీ డియోల్ కుమారుడు ఆర్యమాన్‌ను పరిచయం అవుతున్నాడు. హీరోయిన్ గా కూడా కొత్త అమ్మాయినే అనుకుంటున్నారు. ప్రముఖ బాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్‌తో కలసి సాయి రాజేష్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. త్వరలోనే రిమేక్ కి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది.

# వరల్డ్‌కప్ మ్యాచ్‌లకు ఫామ్‌లో లేని సిరాజ్

2023 ప్రపంచకప్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తుంది. ఇప్పటి వరకు వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో బ్యాట్స్‌మెన్, బౌలర్లు మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నారు. కానీ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ మాత్రం ఈ టోర్నీలో పేలవ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఆసియా కప్?లో విజృంభించిన సిరాజ్.. వరల్డ్?కప్ మ్యాచ్?లకు ఫామ్?లో లేకపోవడం టీమిండియాకు ఇబ్బందిని కలిగిస్తోంది. మొదట ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం ఒకే ఒక వికెట్ తీశాడు. ఆ తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌పై వికెట్లు తీయడంలో ఫెయిల్ అయ్యాడు. 9 ఓవర్లు వేసిన సిరాజ్.. 76 పరుగులు సమర్పించుకున్నాడు. ఇక ఆ తర్వాత పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ లో 2 వికెట్లు తీసి పర్వాలేదనిపించాడు. 8 ఓవర్లలో 50 పరుగులిచ్చి ఇద్దరిని ఔట్ చేశాడు. ఆ తర్వాత బంగ్లాదేశ్‌పై కూడా.. 10 ఓవర్లలో 60 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఇక ఆ తర్వాత న్యూజిలాండ్ పై ఒక వికెట్ తీశాడు. ఇక ఆ తర్వాత ఇంగ్లాండ్?తో జరిగిన మ్యాచ్?లో ఒక్క వికెట్ కూడా తీయలేదు. మరో స్టార్ బౌలర్ మహ్మద్ షమీ విజృంభించడంతో కివీస్ బ్యాట్స్?మెన్స్ డీలా పడిపోయారు. అత్యధికంగా మహ్మద్ షమీ 4 వికెట్లు తీయగా.. జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లు తీశాడు. ఇదిలా ఉంటే.. ఈ టోర్నీలో ఫామ్?లో లేని సిరాజ్.. హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత డగౌట్?లో కూర్చుని ఉండే అవకాశముంది. మహ్మద్ షమీ ఆడిన రెండు మ్యాచ్?ల్లో వికెట్లు తీశాడు. అందువల్ల మిగతా మ్యాచ్‌లకు సిరాజ్ స్థానంలో.. షమీని ఆడించే అవకాశం ఉంది. ఇదే జరిగితే మహ్మద్ సిరాజ్ బయట కూర్చోక తప్పదు.



# 49 వయస్సులో గ్లామర్‌తో ఆకట్టుకుంటున్న కాజోల్

సినిమా పరిశ్రమలో చాల కొద్దిమంది నటీమణులు మాత్రమే ఎక్కువకాలం కొనసాగ గలుగుతున్నారు. అందులో కాజోల్ దేవగన్ ఒకరు. సుమారు 31 సంవత్సరాల పాటు చిత్రసీమలో కొనసాగడం అంటే మామూలు మాటలు కాదు. అటువంటి కాజోల్ 1992లో తన మొదటి సినిమా 'బేఖుది' తో మొదలు పెట్టి ఈరోజు వరకు సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తూ, కాజోల్ తన అందచందాలతో ఇంకా యువనటీమణులకి తానేమీ తీసిపోని అన్నట్టుగా వున్నారు. ఈ సంవత్సరం 'లస్ట్ స్టోరీస్2' అనే సినిమాలో నటించిన కాజోల్, తరువాత 'ది ట్రయల్' అనే వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఈ వెబ్ సిరీస్ లో కాజోల్ నటనని అందరూ ప్రశంసించడమే కాకుండా, ఆమె ఇందులో చాలా బోల్డ్ పాత్ర చేసిందని కూడా అన్నారు. అలాగే ఈమధ్య దసరా ఉత్సవాల్లో కాజోల్ చాలా చురుకుగా పాల్గొనడమే కాకుండా సప్తమి, అష్టమి, నవమి ఈ మూడు రోజులు తన కుటుంబ సభ్యులు అందరితో సంబరాలు చెయ్యడమే కాకుండా, వచ్చిన చాలామంది అతిధులకు భోజనాలు కూడా ఏర్పాటు చేసింది కాజోల్. ఆ మూడు రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో తన కుటుంబం, తన తల్లి, నటి అయిన తనూజ, అలాగే అజయ్ దేవగన్ తరపున బంధువులు, అందరితో చాలా సందడిగా దసరా ఉత్సవాలు జరుపుకున్న కాజోల్ ఆ ఫోటోలను అన్నీ తన సాంఘీక మాధ్యమంలో పోస్ట్ చేసింది. అలాగే తన మూడు రోజుల దసరా సంబరాలకు బాలీవుడ్ నుండి ఎంతోమంది హాజరయ్యారు. అందులో ముఖ్యంగా రాణి ముఖర్జీ, జయ బచ్చన్ కూడా వున్నారు. వీరితో పాటు చాలామంది బాలీవుడ్ నటీనటులు కాజోల్ ఆహ్వానం మేరకు హాజరయ్యారు. కాజోల్, అజయ్ దేవగన్ కుమారుడు యుగ్, సోదరి కుమారుడు అమన్ దేవగన్ ఇద్దరూ వచ్చిన అతిధులకు భోజనాలు వడ్డిస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా పండగా చేసుకుంది కాజోల్. 49 ఏళ్ల కాజోల్ ఈరోజుకి ఎంతో గ్లామర్ గా ఉంటూ, తన అందచందాలతో, నటనతో అందరినీ మెప్పిస్తూ, సినిమాలు, వెబ్ సిరీస్ లు చేసుకుంటూ వెళుతోంది.



# శ్రీలంకతో మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా కష్టమే..!




గాయం నుంచి కోలుకుంటున్న హార్దిక్ పాండ్యా తర్వాతి మ్యాచ్‌లో జట్టులో చేరనున్నాడు. నవంబర్ 2న ముంబైలో శ్రీలంకతో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్ వరకు జట్టులోకి వస్తాడు కానీ.. మ్యాచ్ ఆడుతాడా లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ జట్టులోకి తీసుకోగా.. న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో కీలక సమయంలో ముఖ్యమైన పరుగులు చేశాడు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టీమిండియా అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఇంగ్లండ్‌పై తిరుగులేని విజయం సాధించింది. ఆ క్రెడిట్ అంతా ఫాస్ట్ బౌలర్లకే దక్కుతుంది. మహ్మద్ షమీ రెండు మ్యాచ్‌ల్లో 9 వికెట్లు పడగొట్టి తన పేస్‌తో విధ్వంసం చేస్తున్నాడు. ఇక.. జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కోవడం బ్యాట్స్‌మెన్‌కు కష్టమైన పనిగా మారుతుంది. స్పిన్ విభాగంలో కుల్‌దీప్ యాదవ్ మాయజాలం చేస్తున్నాడు. బ్యాటింగ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ మంచి ఆరంభాన్ని అందిస్తున్నాడు. ఇక విరాట్ కోహ్లీ కూడా అద్భుతమైన బ్యాటింగ్ చేస్తున్నాడు. శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్‌ల ఫామ్ మాత్రం జట్టుకు ఆందోళన కలిగించే అంశంగా ఉంది.

### ప్లేయింగ్ ఎలెవన్ అంచనా..

రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్/శార్దూల్ ఠాకూర్.

## రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 నిర్వహణ

### ఎన్నికల శిక్షణ తరగతుల పరిశీలన



**జనగామ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు–2023, నిర్వహణ నేపథ్యంలో రెండవ రోజు జనగామ, స్టేషన్ ఘనపూర్ లలో కొనసాగుతున్న పిఓ, ఏపిఓల ఎన్నికల శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ పొందిన, పొందున్నత పిఓ, ఏపిఓ లతో ఎన్నికల ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు, విధులు నిర్వహించడంలో ఎలా వ్యవరించాలి. అనే విషయాలపై వారినీ అడిగి తెలుసుకున్నారు. వారి సందేహాలకు సమాధానాలు కలెక్టర్ స్వయంగా చెప్పారు. ట్రైనింగ్ పొందిన పిఓ లను ఏపీఓలను పిలిచి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆరోఓలు మురళీ కృష్ణ, రాంమూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, ఇస్మాయిల్, వినోద్ కుమార్, కే. రాము, అనిల్ కుమార్, డాక్టర్ మనోహర్, నాగులు, కొర్నిలియస్, రామాచారి, రవీందర్, రమేష్, తాహసిల్దార్స్ మహిపాల్ రెడ్డి, వెంకటేష్, తదితులున్నారు.

## శైలజ తండ్రి మృతి



### పరామర్శించిన కవులు, కళాకారులు

**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జనగామ రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు పొట్టబత్తిని భాస్కర్ సతీమణి శైలజ నాన్న మృతి చెందటంతో మంగళవారం జనగామలో జిల్లా కవులు కళాకారులు వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని ప్రకటించారు. పరామర్శించిన వారిలో జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ,కవి హృదయం సాహిత్య వేదిక, వ్యవస్థాపక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిన సోమనర్సింహచారి, శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, తెలంగాణ గౌడ రచయితల సంఘం అధ్యక్షులు గడ్డ మనోజ్ కుమార్ గౌడ్, అభినందన సోషల్ సర్వీసు అంబాల శివనాథ్ గౌడ్, రచయిత్రి కొట్టే శ్రీలత, డాక్టర్ వరూధిని, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com